ఆయకట్టు రైతులు

# ఎక్కడా నష్టపోకూడదు..

**మీకున్న పదవులతో బాధ్యతాయుతంగా పని చేయండి...**

**సాగునీటి సంఘం నూతన సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత..**

**సీసీ రోడ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సునీత..**



**రామగిరి మేజర్ న్యూస్:** చెరువుల కింద రైతులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పంటలు సాగు చేస్తుంటారని.. ఏ కారణం చేత కూడా వారు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని సాగునీటి సంఘం నూతన సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలుపొందిన అధ్యక్షులు, ఉపాధ్యాక్షులు, టీసీ మెంబర్లు వెంకటా పురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. గ్రామాల్లో ఎక్కడా గొడవలు లేకుండా అంతా

మిగతా 2లో

18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 16 డిసెంబర్ 2024 | పేజీలు 12



08

క్రీడాకారులు గెలుపోటములను

## సమానంగా తీసుకోవాలి

జిల్లా ఎస్పీ

క్రికెట్ ఫైనల్ పోటీలో హిందూపూర్ సబ్ డివిజన్ జట్టుపై జిల్లా ఏఆర్ ఆర్మ్డ్ రిజర్వ్డ్ జట్టు విజయం





**మన ఊరు, మన భాష పైన**

## ప్రతి ఒక్కరికి అభిమానం ఉండాలి

**అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** మన ఊరు, మన రాష్ట్రం, మన భాష పైన ప్రతి ఒక్కరికి అభిమానం ఉండాలని, తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పిలుపునిచ్చారు.ఆదివారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్

మిగతా 3లో

తల్లిదండ్రులూ...

## మైనర్లకు వాహనాలు ఇవ్వకండి

జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో డ్రైవ్ చేయడానికి వాహనాలు ఇవ్వొద్దని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రేమ, గారాబంతో మొహమాటానికి పోయి ద్విచక్ర వాహనాలు మైనర్లకు ఇస్తున్నారన్నారు. జరగరానిది జరిగాక గుండెలు బాదుకుంటుండటం ఆవేదన కల్గిస్తోందన్నారు. గడచిన 24 గంటలలో బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి,న వారిపై 42 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 09 కేసులు నమోదు చేశారు. గడచిన 24 గంటలలో హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 406 కేసులు నమోదు చేశారు. రూ.1,21, 910/- లు ఫైన్స్ వేశారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 161 మందిని తనిఖీలు చేసి నలుగురిని పోలీసు స్టేషన్లకు తరలించారు.



## ఆయుష్.. నమ్మకమైన వైద్యం..

08

డాక్టర్. పోగుల కుమారయ్య. రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి ఫిజీషియన్స్. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ. ఆంధ్రప్రదేశ్



శింగనమలకు

## గడ్డుకాలం దాపురించిందా...?

- సిక్స్ వే భూతంతో శింగనమలకు వన్నె తగ్గుతుందా?
- దశాబ్దాల చరిత్ర కలిగిన శింగనమలకు దారి లేకుండా పోతుందా...!
- ప్రజల ప్రాణాలు పోతాయని తెలిసినా పట్టించుకోరా...ప్రమాదం జరిగాక స్పందించిన లాభమేంటీ
- ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోకపోవడం పై సర్వత్రా విమర్శలు

మిగతా 4లో

## అమరజీవి ఆత్మార్పణ దినం

**ఆవోప ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు, పలు సేవా కార్యక్రమాలు ..**




**అనంతపురం మేజర్ న్యూస్ :** నేడు ఆవోపా ఉమ్మడి జిల్లా అనంతపురం, ఆవోప పట్టణ శాఖ మరియు ఆవోపా మహిళా విభాగం అనంతపురం క్లాక్ టవర్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళా విభాగం వారు పేదలకు బ్రెడ్లు, పండ్లు పేదలకు అందజేశారు. ఆవోప పట్టణ శాఖ వారు రాష్ట్రీయ సేవా భారతి ఆధ్వర్యంలో నడుస్తున్న వసతి గృహమునందు అనాధ పిల్లలకు బిస్కెట్స్ పంపిణీ చేశారు . కొత్తూరు అమ్మవారి శాలలో రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆవోపా సభ్యులు రక్త దానం చేశారు. నేటి ఈ కార్యక్రమాలలో ఆవోప జిల్లా అధ్యక్షులు భవనారి వెంకటేష్ బాబు, కోశాధికారి మేడా సురేష్ బాబు, ఆఫీస్ సెక్రటరీ హరి, తొమ్మండ్రు రవీంద్రనాథ్, శంకరప్ప, పట్టణ ఆవోప అధ్యక్షులు ఏవీఎస్ ప్రసాద్, కార్యదర్శి విజయ్ కుమార్, కోశాధికారి కొట్ర మల్లికార్జున, వారి కార్యవర్గం,సభ్యులు మరియు ఆవోప మహిళా విభాగ్ అధ్యక్షురాలు గూడూరు అనురాధ, కన్వీనర్ కాకుమాను చంద్రకళ మరియు మహిళా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. గుజరాత్ టూర్ నందు కొంతమంది ఆవోప కుటుంబ సభ్యులు నేడు అహ్మదాబాద్ లో వారు బస చేస్తున్న హోటల్ నందు ఆవోప ఉమ్మడి జిల్లా అనంతపురం కార్యదర్శి

మిగతా 2లో



## ఆర్థిక మంత్రిని కలిసిన గవి మఠం పీఠాధిపతి

**పీఠాధిపతి ఆశీర్వచనం తీసుకున్న... ఆర్థిక మంత్రి పయ్యావుల.**

**మంత్రి కేశవ్ స్వగృహాన్ని సందర్శించిన జగద్గురు చన్న బసవ రాజేంద్ర స్వాములు .**

**గవి మఠం అభివృద్ధికి సిజిఎఫ్ నిధులు కేటాయించాలని వినతి**

**నిధుల విడుదలకు సానుకూలంగా స్పందించిన మంత్రి కేశవ్**

**ఉరవకొండ, మేజర్న్యూస్:** పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం అభివృద్ధికి సి జి యఫ్ నిధులు విడుదలకు తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ను ఉరవకొండ శూన్య సింహాసనాదీశ్వర జగద్గురు శివ పీఠాధిపతి శ్రీ చన్న బసవ రాజేంద్ర స్వాములు కోరారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల లో రాష్ట్ర ఆర్థిక మంత్రి

మిగతా 03 ▸▸

## గొడశల పల్లి చెరువులో
# అక్రమంగా నీటి చౌర్యం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని గొడసల పల్లిలో అక్రమంగా నీటి చౌర్యం జరుగుతోందని గ్రామస్తులు వివరించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన ఓ కౌలు రైతు చెరువు నుంచి అక్రమంగా మోటర్, పంపు ద్వారా తన శనగ పొలంలోకి తీసుకెళ్తున్నాడని గ్రామస్తులు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని సర్పంచ్ గమనించి మందలించినా కూడా ఎవరికైనా చెప్పుకో ఏమైనా చేసుకో నా ఇష్టం అంటూ ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అక్రమంగా చేస్తున్న నీటి శౌర్యాన్ని అరికట్టి పంట పొలాలకు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి నీటి చౌర్యని అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రభుత్వ విప్ ను కలిసిన దొడగట్ట నీటి సంఘం అధ్యక్షురాలు బోయ రమాదేవి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులను మర్యాద పూర్వకంగా కలిశారు. నిన్న జరిగిన సాగునీటి ఎన్నికల నేపథ్యంలో, దొడగట్ట సాగునీటి సంఘం అధ్యక్షురాలుగా నూతనంగా ఎంపికైన బోయ రమాదేవి, తన భర్త మాజీ సర్పంచ్ దొడగట్ట రామాంజనేయులు ఆదివారం ఆయనను కలిసి శాలువతో సత్కరించారు. తను ఎన్నికకు సహకారం అందించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపేందుకు వచ్చానని రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు కాదలూరు మోహన్ రెడ్డి, నీటి సంఘం ఉపాధ్యక్షుడు సుంకన్న పాల్గొన్నారు .

## కుటుంబ సభ్యుల కోసం ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోండి
### డ్రైవర్లకు కూడేరు సీఐ రాజు సూచన



**కూడేరు, మేజర్ న్యూస్** : కూడేరు మండలం జల్లిపల్లి టోల్గేట్ వద్ద శనివారం అర్ధరాత్రి నుంచి సీఐ రాజు ఆధ్వర్యంలో ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలతో లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి టీ తాగించి పంపిస్తున్నాము అని తెలిపారు. తెల్లవారుజామున జరిగే రోడ్డు ప్రమాదాలు నియంత్రించాలనే సంకల్పంతో జిల్లా ఎస్పీ పి జగదీష్ ఐపిఎస్ జిల్లాలోని జాతీయ రహదారులపై 'ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసిన ఈనేపథ్యంలో జల్లిపల్లి టోల్ గేట్ వద్ద అర్ధరాత్రి నుండీ ఇరోజు తెల్ల వారుజాము వరకు 'ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. టోల్ గేట్ మీదుగా అనంతపురం – ఉరవకొండల వైపు జాతీయ రహదారిపై వెళ్తున్న లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి నిద్ర మత్తు నుండీ తేరుకునేలా ఫేష్ వాష్ తో పాటు కొంచెం టీ కూడా తాగమని డ్రైవర్లకు తెలియజేశారు. లారీలు, కార్లు, వ్యాన్లు, బస్సులు, తదితర వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు సీఐ రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో కూడేరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా పార్వతి, పరమేశ్వరుని విగ్రహ ప్రతిష్ట

**గుత్తి, మేజర్ న్యూస్** : మండలంలోని ఊటకల్లు గ్రామ సమీపంలో ఆదివారం పార్వతి పరమేశ్వరుని విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. హైదరాబాద్ నివాశం ఉంటున్న బ్రహ్మణులు పార్వతి, పరమేశ్వరులు, నాగప్పల విగ్రహ ప్రతిష్ట, మహహెూమం, వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ఊటకల్లు గ్రామస్తులతో పాటు చూట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు.

## బాధిత కుటుంబానికి
# రూ.20వేలు ఆర్థిక సాయం
### మల్లీశ్వరి కుటుంబానికి అండగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

**శెట్టూరు, మేజర్ న్యూస్** : మల్లీశ్వరి కుటుంబానికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ అండగా నిలిచారు. వివరాల్లోకెళ్తే బ్రహ్మసముద్రం మండలం పిల్లలపల్లి గ్రామానికి చెందిన బోయ మల్లీశ్వరి భర్త బోయ రమేష్ 4నెలల క్రితం గుండె పోటుతో మరణించారు. భర్త మరణం తర్వాత కుటుంబ భాద్యతలు మల్లీశ్వరి మోస్తున్నది. ఈమెకు 5మంది సంతానం నలుగురు ఆడపిల్లలు ఒక బాలుడు ఉన్నారు. మల్లీశ్వరి కుటుంబ పోషణ కోసం పొదుపు మహిళా సంఘంలో అప్పు తీసుకున్నది. అప్పు తీర్చడానికి పిల్లలను కాలేజ్, పాఠశాలకు పంపించకుండా రోజు దినసరి కూలి పనులకు తీసుకెళ్తున్నది. పిల్లలపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అశోక్, నరసింహారెడ్డి



ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన బద్దేనాయక్ ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులతో పిల్లపల్లి గ్రామానికి వెళ్ళి 5నెలలకు సరిపడ అప్పు తీర్చడానికి రూ.20,000లు అందించి, రేపటి నుండి పిల్లలను బడికి పంపించాలని మల్లీశ్వరికి కోరడమైనది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి హరీష్, సభ్యులు తిప్పేస్వామి, ఉపాధ్యాయులు అశోక్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## ఆయకట్టు రైతులు ఎక్కడా నష్టపోకూడదు..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఏకగ్రీవంగా గెలవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా సాగునీటి సంఘం విధులు ఏంటి.. వారు ఏం చేయాలన్న దాని పై అవగాహన పెంచుకో వాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి చెరువుకు నీరందించాలన్నది మా లక్ష్యం అని.. వచ్చిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఆయకట్టు రైతులకు ఏ సమస్య వచ్చినా.. మీరు ముందుండి పరిష్కరించాలన్నారు. వీటిలో ఎక్కడా రాజకీయాలకు తావివ్వొద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు. మరోవైపు రామగిరి మండలం దుబార్లపల్లిలో 55 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఆమె పరిశీలించారు. గ్రామంలో నాయకులు, గ్రామస్థులతో కలసి రోడ్ల నాణ్యతను చూశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే గ్రామాల్లో అభివృద్ధి కనిపిస్తోందన్నారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో కనీస మౌళిక వసతులు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ ఆరు నెలల్లోనే అనేక అభివృద్ధి పనులు చేపట్టామని.. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చూస్తారని అన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**గుత్తి, మేజర్ న్యూస్** : గత నాలుగు రోజలు క్రితం అత్మహత్యయత్నానికి పాల్పడిన రమాదేవి (25) కర్నూలు అసుపత్రి లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తెలిసింది. మండలంలోని కే ఉబిచేర్ల గ్రామానికి చెందిన రామాంజినేయులంతో మామిళ్ళపల్లి కి చెందిన రమాదేవితో గత నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందన్నారు. దంపతులకు కుమారుడు ఉన్నట్లు తెలిపారు. కాగా ఈ మద్య కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురైన రమాదేవి ఒంటిపై కిరోసిన్ పోసుకోని నిప్పంటించంకోని అత్మహత్యయత్నంకు పాల్పడటంతో గమనించిన స్థానికులు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిక్షించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు అసుపత్రి కి బదిలీ చేయగా చికిత్స పోందుతూ మృతి చెందినట్లు తెలిపగా, ఈ సంఘటనపై గుత్తి పోలీసులు కేసు నమోదు చేసుకోని విచారిస్తున్నారు.

## వడ్డెర్ల అభ్యున్నతి కోసం కృషి చేస్తా
### ప్రభుత్వ పథకాలు వడ్డెర్లకు అందేలా చూస్తాం
### వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే వెంకటేశులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** వడ్డెర్ల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని, వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు దరిచేరేలా చూస్తామని వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్డే కుంచపు వెంకటేశులు తెలిపారు. ఆదివారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వెంకటేశులును నారాయణపురం పంచాయతీ వడ్డెర సంఘం నాయకులు వడ్డే హనుమంతు, వడ్డే రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురంలో ఇంతవరకు వడ్డెర్ల కోసం కళ్యాణమండపం లేదని, అలాగే ఎంతో మంది వడ్డెర్లు నిరుపేదలు ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి వారికి ఇళ్లు ఇప్పిం చాలని కోరారు. ఈ విషయంపై జిల్లా అధ్యక్షులు కుంచపు వెంకటేశులు మాట్లాడుతూ.. ఇళ్లు లేని వారికి ఇళ్లు ఇప్పించేలా కృషి చేస్తామని, ఉమ్మడి జిల్లాలలో ఉన్న వడ్డెర్ల సమస్యలను, కళ్యాణ మండపం మంజూరు చేయించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అమీర్భాయ్, వేణుగోపాల్ నాయక్, వడ్డే సాయి, వడ్డే చందు, జి.రామకృష్ణ, రాజుగౌడ్, సుబ్బరాయుడు, వడ్డే నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దత్త జయంతి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : మార్గశిర మాసం పౌర్ణమి పురస్కరించు కొని హెచ్ఎల్సీ కాలనీలోని శ్రీ అక్కల్కోట్ మహారాజు, వలి ఆశ్రమం, కొల్హాపూర్ అమ్మవారి ఆలయంలో దత్తాత్రేయ వ్రతం ను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో మందహాసం ఏర్పాటు చేసి దానికి అరటి పిలకలు మామిడి తోరణాలతో వివిధ పుష్ప మాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించి మధ్యలో కలిశాన్ని ఏర్పాటు చేసి స్వామివారి వ్రతమును ఆచరించారు. ప్రతి వ్రతంలోని ముగింపు కథకు స్వామివారికి నివేదన చేస్తూ కథలను వివరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు తర్వాత సామూహికంగా సిద్ధ మంగళ స్తోత్రమును పారాయణం చేయించారు మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి ఆత్మార్పణ దినం



గుజరాత్ టూర్‌లో ఆవోప సభ్యులు... అమరజీవి పొట్టి శ్రీరాములు గారికి ఘన నివాళి

▸▸ మొదటి పేజీ తరువాయి

అయిన జయంతి సత్యారాం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు కి ఘనంగా నివాళులర్పిస్తూ వారి త్యాగనిరతిని స్మరించుకున్నారు. ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహించారు.



## కామ్రేడ్ రామ్ స్వరూప రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ఐఎఫ్‌టియు నాయకులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గుత్తి రోడ్డులో నాగిరెడ్డి భవన్‌లో ఐఎఫ్టియు నాయకులు అమరుడు కామ్రేడ్ రామ్ స్వరూప రెడ్డి ఎనిమిదవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ కామ్రేడ్ రామకృష్ణారెడ్డి అమరుడైన తర్వాత వారి కుమారుడు రాం స్వరూప రెడ్డి విప్లవ ఉద్యమంలోకి వచ్చి వారి తండ్రి వరసత్వాన్ని కొనసాగిస్తూ ఐఎఫ్టి యూనియన్‌లో ఉంటూ కార్మిక ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ విచ్చిన్నకర శక్తుల చేతిలో హత్యకు గురై మరణించడం శ్రామిక వర్గ ప్రజలను తీవ్రంగా బాధించినది. తండ్రి కొడుకుల మరణం పార్టీకి తీవ్ర నష్టమని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా యేసు రత్నం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చెన్నప్ప, రామిరెడ్డి, లింగమయ్య, ఎర్రి స్వామి, సురేష్, తిప్పయ్య, సాంబ, చిక్కన్న, మాబు, నాగరాజు పాల్గొన్నారు.

## మన ఊరు, మన భాష పైన
# ప్రతి ఒక్కరికి అభిమానం ఉండాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ జీవితంలో దానాలలో గొప్పదానం ప్రాణదానమన్నారు.దేశంలో స్వాతంత్రం కోసం భగత్ సింగ్ లాంటివారు, ఆంధ్ర రాష్ట్రంలో పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మార్పణం ప్రతి ఒక ఆంధ్రుడు గుర్తుంచుకోవాల్సిన విషయమన్నారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జీవోను విడుదల చేసిందని, ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో జరుపుకోవాలని చెప్పడం చాలా సంతోషించ, గర్వించదగ్గ విషయమన్నారు.గతంలో నేను నెల్లూరు జిల్లాలో పనిచేయుచున్న సమయంలో చాలామంది ఉదయాన్నే మద్రాస్ కు వెళ్లి సాయంత్రానికి తిరిగి నెల్లూరుకు చేరుకునేవారని, అలాగే నెల్లూరు తమిళంలో కూడా మాట్లాడేవారని, మద్రాసుల్లో కూడా చాలా మంది తెలుగు వారు ఉన్నారని తెలుగు మాట్లాడేవారని, మొన్న జరిగిన ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో గెలిచిన గుకేష్ దొమ్మరాజు తెలుగు వాడేనని గుర్తు చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత వివిధ భాషలు మాట్లాడేవారికి వారి పరిపాలన సౌలభ్యం కొరకు ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పాటు చేయాలని ఆలోచన వచ్చిందని, ఆ విధంగా వివిధ రాష్ట్రాలు ఏర్పడ్డాయని కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడలేదని, దీనిని పరిశీలించిన శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఉద్దేశంతో ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుకు ప్రాణ త్యాగాన్ని చేశారు. అలాగే దళితులను పవిత్ర స్థలాలైన దేవాలయాలలోకి ప్రవేశం కొరకు పోరాటం చేశారన్నారు. ఇలాంటి త్యాగాల ఫలితమే మన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడానికి కారణమైందని, ఈనాడు దళితులను దేవాలయాలలో ప్రవేశాలు పూజారులుగా ఉన్నారని, వారు సాధించిన ఫలితాన్ని ఇంకా అభివృద్ధి చేసేందుకు ఈరోజు మన ప్రభుత్వం స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 దిశగా అడుగులు వేస్తున్నదన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ దేనినైనా సాధించాలనే దృఢ సంకల్పం ఉంటే దేనినైనా సాధించవచ్చుని పొట్టి శ్రీరాములే నిదర్శనమని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర కోసం దాదాపు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తాను ఆత్మార్పణ చేసుకొని మనకు అంతరాష్ట్రాన్ని తీసుకొచ్చారన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితులై క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరుగా నిలుస్తూ వారితో పలు ఉద్యమాలలో పాల్గొని తెలుగు జీవితాన్ని కూడా అనుభవించి మనకు విజయాలను అందించారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడున్న పిల్లలందరూ చదువులో మీకు గమ్యాన్ని చేరుటకు ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని లెక్కచేయకుండా ముందుకు సాగాలని, మీరు అనుకున్న లక్ష్యాలను, గమ్యాన్ని చేరేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి అందే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతపురం, శింగనమల బీసీ కాలేజ్, హాస్టల్ విద్యార్థినులు పలు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు చేయగా, వారికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పరిషత్ చైర్మన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, కలెక్టర్ కార్యాలయం ఏ ఓ అలెగ్జాండర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి సుభాషిని, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ఐసీడీఎస్ ఏపీడీ వనజా అక్కమ్మ, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, మెజిస్టీరియల్ విభాగం సూపరింటెండెంట్ వసంతలత, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్, ఉద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక మంత్రిని కలిసిన గవి మఠం పీఠాధిపతి

▸▸ మొదటి పేజీ తరువాయి

పయ్యావుల కేశవ్ స్వగృహాన్ని గవి మఠం పీఠాధిపతులు ఆదివారం ఉదయాన్నే సందర్శించారు. మంత్రి పయ్యావుల కేశవ్ పీఠాధిపతులను సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. పీఠాధిపతుల రాకకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సంతృప్తి వ్యక్తం చేశారు. పీఠాధిపతుల పాద పద్మములకు నమస్కరించిన మంత్రి కేశవ్ స్వామివారి ఆశీర్వచనం అందుకున్నారు. పీఠాధిపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి కేశవ్ ను పీఠాధిపతులు చన్న బసవ రాజేంద్ర స్వాములు ఆశీర్వదించినారు. ఈ సందర్భంగా స్వామివారు గవి మఠం అభివృద్ధికి రూ 2.50 కోట్ల సిజిఎఫ్ నిధుల మంజూరుకు తమ వంతు కృషి చేయాలని మంత్రిని కోరారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి హిందూ దేవాలయాల అభివృద్ధికి కేటాయించే నిధులు రావడానికి తమ వంతు ప్రయత్నం చేయాలని తెలిపారు. నిధుల మంజూరుకు సంబంధించి విజ్ఞాపన పత్రాన్ని స్వామి వారు రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ కు సమర్పించారు. పీఠాధిపతుల ఆధ్వర్యంలో గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ ను తలపాగ, శాలువాతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి ఫర్టిలైజర్ యజమాని రాయల్ భీమన్న, విట్టల్ రుక్మిణి వృద్ధ అనాధాశ్రమం వ్యవస్థాపకులు డి. ఎర్రి స్వామి, తెదేపా నాయకులు ఏళ్ల తిమ్మప్ప పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురము మేజర్ న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని పురాతన బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో కొలువైన ఆదిత్యునికి అర్చకులు ప్రకాష్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం వేకువ జామునే సూర్యనారాయణ స్వామి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి, అనంతరం తైలాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి భక్తులకు ఆదిత్యుని దర్శన భాగ్యం కల్పించి, వారి పేరు మీద ప్రత్యేక పూజలు జరిపి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సూర్యనారాయణ స్వామి దర్శనార్థం పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అతి పురాతన దేవాలయంగా పేరొందిన సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదిత్యుని ఆదివారం సూర్యుడు ఉదయిస్తున్న సమయాన దర్శించుకుని, స్వామికి తైలాభిషేకం జరిపి, విశిష్ట పూజలు ఆచరిస్తే ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని ఇక్కడి భక్తుల విశ్వాసం. అందుకే స్వామి దివ్య దర్శనం కోసం ప్రతి ఆదివారం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు విశేషంగా తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకోవడం ఇక్కడి ఆలవాయితీ. సూర్య దేవాలయం చెంతనే కొలువుదీరిన మహా శివునికి అర్చకులు మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగ రూపంలో వెలసిన పరమేశ్వరునికి ఉదయాన్నే రుద్రాభిషేకం, పుష్పాలంకరణ, విశిష్ట పూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. అర్చకులు భక్తులకు మహా శివుని దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి ఆశీర్వచనం తీసుకున్నారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహం నందు ఆదివారం వసతి గృహ సంక్షేమ అధికారి జి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత సేవా రత్న జాతీయ అవార్డు గ్రహీత ఎంపీ మల్లికార్జున హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు 41 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు. ఆంధ్రులకు ప్రాత: భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేలూరి మరియప్ప ఆధ్వర్యంలో
# తెదేపా సభ్యత్వం నమోదు



స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న ప్రజలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మరియప్ప ఆధ్వర్యంలో బూత్ 122 నందు దాదాపు 68 మంది సభ్యత్వం నమోదు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. సందర్భంగా వేలూరు మరియప్ప మాట్లాడుతూ అధికారంలో కూర్చున్న కూటమి ప్రభుత్వం ప్రజలు రైతుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అద్వాన స్థితిలో ఉన్న రోడ్లను వేస్తూ ప్రజల మనన్న పొందిందన్నారు. దీనికి నిదర్శనం నిన్న జరిగిన చెరువు సంఘం ఎన్నిక ఏకగ్రీవ ఫలితాలే నీదర్శనం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి చేస్తున్న పనులను చూసి ప్రజల స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు కి ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మరియప్ప, టీచర్ షేక్ హుసేన్, మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐచర్ వాహనంలో గొర్రెల ఎరువు తీసుకెళ్తుండగా ప్రమాదం

### అదుపుతప్పి వ్యక్తి మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దు ద్దేకుంట గ్రామ సమీపంలో ఐచర్ వాహన ప్రమాదంలో రమేష్ బాబు (24) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు మడకశిర మండలం ఆముదాల గొంది పంచాయితీ ఈ రామగిరి గ్రామానికి చెందిన రమేష్ బాబు అదే గ్రామానికి చెందిన నాగభూషణ కర్ణాటక రాష్ట్రం దొడ్డ బాలాపుర్ తాలూకా ముక్కడి గట్టు గ్రామానికి చెందిన డ్రైవర్ ఆనంద్ కుమార్ ఐచర్ వాహనం నెంబర్ కే ఏ 43 ఏ 36 21 నెంబర్ గల వాహనంలో రోజు మాదిరిగానే దినసర కూలి గా మృతుడు వెళ్లేవాడని కర్నూలు జిల్లా పత్తికొండ టౌన్ చుట్టుపక్కల గ్రామాలలో గొర్రెల ఎరువును వాహనంలో లోడ్ చేసుకుని వస్తుండగా దుద్దేకుంట గ్రామ సమీపాన రాగానే డ్రైవర్ వాహనంలో ఎరువుల బస్తాలకు కట్టిన తాడు లూజ్ అయ్యాయని, క్యాబిన్ లో ఉన్న రమేష్ కు తెలపడంతో వాహనం టాప్ ఎక్కి వాహనం లోని బస్తాలకు లూజ్ అయిన తాళ్ళను సరి చేస్తుండగా డ్రైవర్ అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా ఐచర్ వాహనాన్ని ముందుకు నడపడంతో ఐచర్ పైనున్న బాబు అదుపుతప్పి రోడ్డుపై క్రిందికి పడడంతో తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడెక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుని తండ్రి ఈశ్వరప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివ తెలిపారు. మృతుని పోస్ట్ మార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సాయిబాబా మాలాధారణ స్వాములుకు ఇరుముడి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** శ్రీ సాయి బాబా దేవాలయంలో ఆదివారం షిరిడికి వెళ్లే 36మంది భక్తులకు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. కనేకల్ గ్రామంలో కొత్తపల్లి క్రాస్ వద్ద వెలిసిన శ్రీ సాయిబాబా దేవాలయంలో ఆదివారం రోజున ఇరుముడి కార్యక్రమం సందర్భంగా శ్రీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయి భక్తులు ఇరుముడి కార్యక్రమం భక్తులు బంధువుల సమక్షంలో నిర్వహించారు. ఈ ఇరుముడి కార్యక్రమంలో సాయిబాబా దేవాలయంలోని ప్రధాన గురుస్వామి జగన్నాథ స్వామి ఆధ్వర్యంలో మరియు ఆలయ ప్రధాన కమిటీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూల శీను, నాగేంద్ర, కృష్ణారెడ్డి, తిక్క స్వామి మరియు భక్తుల నడుమ ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్న ప్రసాద సంతర్పణ నిర్వహించారు. సాయిబాబాని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు.

## పార్టీలకు అతీతంగా సన్మాన కార్యక్రమం

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన చెరువు సాగునీటి ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్న లేపాక్షి పెద్ద చెరువు సంఘం అధ్యక్షులు సిటీ ఆంజనేయులు అలాగే ఉపాధ్యక్షులు గంగిరెడ్డిని పార్టీలు అతీతంగా ఘనంగా పూలమాల వేసి శాలువాలతో నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి చెందిన నారాయణస్వామి, లేపాక్షి మాజీ ఎంపీటీసీ చలపతి మాధవరెడ్డి, ఈడిగ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కల్లూరు నరసింహప్ప, కొండూరు మాజీ సర్పంచ్ శ్రీరాములు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నకిలీ ముతవల్లి షకీల్‌షఫిని తొలగించాలి

### బీజేపీ నేత ఫయాజ్ డిమాండ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నకిలీ ముతవల్లీ షకీల్ షఫిని వెంటనే తొలగించాలని బీజేపీ జాతీయ మైనార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఫయాజ్ డిమాండ్ చేశారు. నకిలీ ముతవల్లీ విషయంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కూడా జోక్యం చేసుకుని షకీల్ షఫిని తొలగించి, మజీద్ కాంప్లెక్స్‌లో ఉన్నవారికి న్యాయం చేయాలని ఫయాజ్ కోరారు. ఆదివారం స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో ప్రభుత్వ సలహదారుడు షరీఫ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి వినతి పత్రం అందజేశారు. ముతవల్లీ ముసుగులో షకీల్ షఫి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం అనంతపురంలోని సప్తగిరి సర్కిల్‌లో ఉన్న మజీదుకు వచ్చే నిధులను సొంత అవసరాలకు వాడుతున్నాడని, షకీల్ షఫిపై ఆరోపణలు ఉన్నాయన్నారు. నగరం నడిబొడ్డున ఉన్న సప్తగిరి సర్కిల్ రోడ్డు వెడల్పుకు బీజేపీ పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. అయితే ముతవల్లి ముసుగులో నిధులను స్వాహా చేయడమే కాకుండా మజీదు కాంప్లెక్స్‌లో వచ్చే బాడుగు డబ్బులు కూడా సొంత అవసరాలకు వాడుకుంటున్నాడని ఆరోపించారు. నకిలీ ముతవల్లి షకీల్ షఫిపై చర్యలు తీసుకోకపోతే, ముస్లిం మైనార్టీలందరూ కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని ఫయాజ్ హెచ్చరించారు.

## ఆశ్రయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలో ని ఆశ్రయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక ఆర్జెఎచ్ కల్యాణ మంటపం నందు ఉచిత కంటి వైద్య శిబిరం శంకర్ ఆసుపత్రి వారి తొడ్పాటు తో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతి క కార్యక్రమం లు మండలం ప్రజలు ను ఎంత గానో ఆకట్టుకొన్నాయి. ఉదయం యోగ ఆసనాలతో ప్రారంభం అయి సంస్కృతి కార్యక్రమంలు ప్రతిభ కనబరిచిన వారికీ ట్రస్ట్ సభ్యులు ప్రశంస పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రయి ట్రస్ట్ నిర్వాహకులు నలినాక్షి, బాబు, శ్రీనివాసులు, వివిధ గ్రామాల భర్తనాట్యం కళాకారులూ గ్రామస్తులు ఇతరులు పాల్గొన్నారు.

## ఖురాన్ కంఠస్థ ప్రతిభా పోటీలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఖురానిక్ స్టడీస్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం నగరంలోని ఆదర్శ నగర్‌లో మస్జిద్ ఇ ఇస్మాయిల్ బియాబాని మసీద్లో ఖురాన్ కంఠస్థ క్వార్టర్ ఫైనల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కోఆర్డినేటర్ అబ్దుల్ రహ్మాన్ సుఫ్ఫీవిచ్చేశారు. న్యాయ నిర్ణేతలుగా మౌలానా హాఫిజ్ అబ్దుల్ హఖ్, అనీసుర్ రహమాన్, హాఫిజ్ షకీల్ ఉమ్రీలు వ్యవహరించారు. జిల్లా వ్యాప్తంగా 110 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 11 మంది విద్యార్థులు సెమీఫైనల్ కు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జమాఅతతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షులు యాసీర్ అహ్మద్. నగర నవాజ్ అమ్మద్, నాయకులు జమీర్, హసన్, పాల్గొన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్ చోరీకి యత్నం

### గ్రామస్తులు గమనించడంతో దుండగులు పరార్

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తలమర్ల వాండ్ల పల్లి పంచాయతీ పెద్ద ఎల్లంపల్లి సమీపంలో వ్యవసాయ అవసరాల కోసం రైతుకు సంబంధించిన ట్రాన్స్ ఫార్మర్ ని ఏర్పాటు చేసుకోగా ఆదివారం రాత్రి దుండ గులు అపహరణకు యత్నిస్తుండగా గ్రామస్తులు గమనించి అక్కడికి వెళ్లడంతో దుండగులు పరారయ్యారని గ్రామస్తులు తెలిపారు. గడిచిన కొద్ది కాలంలోనే రైతుల కు సంబంధించిన డ్రిప్పు వైర్లు, విద్యుత్ కరుణ వస్తువులను అపహరణకు గురి అవుతుండంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విన్నవించు కుంటున్నారు.

## పొట్టి శ్రీరాములు పట్టుదల స్ఫూర్తిదాయకం..

### జేఎన్టీయూఏ విసి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం లో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పరిపాలన భవనములో నిర్వహిచారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రములో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్యతో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు, సిబ్బంది పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి వేరు చేసి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలని ఆయన సాగించిన మహత్తర పోరాటం మరువలేనిది. తెలుగువారి ప్రతిష్ట కోసం ప్రాణత్యాగం చేసి అమరుడైనాడని, రాష్ట్ర ఏర్పాటు ఆంధ్రుల కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవియైన మహాపురుషుడు, పొట్టిశ్రీరాములు, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతుడైనవాడని, మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని తెలిపారు. పొట్టి శ్రీరాములు స్వాతంత్ర్యం పోరాటంలో ప్రముఖ పాత్ర వహించడంతో పాటు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం తేవడం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలు సైతం పణంగా పెట్టిన వ్యక్తి అని కొనియాడారు. పొట్టి శ్రీరాముల విశిష్ట వ్యక్తిత్వం, పట్టుదల ప్రతి ఒక్కరు అలవరుచుకోలని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య, యూనివర్శిటి డైరెక్టర్లు ఆచార్య పి. ఆర్. భానుమూర్తి, ఆచార్య పి. సుజాత, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య జి.వి. సుబ్బా రెడ్డి, ఆచార్య ఎ.పి. శివకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, ఉపకులపతి పి.ఎ. ఏ ఆర్ నూర్ మహమ్మద్, ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.






## శింగనమలకు గడ్డుకాలం దాపురించిందా...?

**శింగనమల, మేజర్ న్యూస్ :**

> సిక్స్ వే భూతంతో శింగనమలకు వన్నె తగ్గుతుందా?
>
> దశాబ్దాల చరిత్ర కలిగిన శింగనమలకు దారి లేకుండా పోతుందా...!
>
> ప్రజల ప్రాణాలు పోతాయని తెలిసినా పట్టించుకోరా...ప్రమాదం జరిగాక స్పందించినా లాభమేంటీ
>
> ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోకపోవడం పై సర్వత్రా విమర్శలు

అనంతపురం జిల్లాలో గల్లీ నుండి ఢిల్లీ వరకు పేరున్న శింగనమలకు గడ్డుకాలం దాపురించిందని పలువురు చర్చించుకుంటున్నారు.అమరావతి సిక్స్ వే భూతంతో శింగనమలకు వన్నె తగ్గుతుందని, దశాబ్దాల చరిత్ర కలిగిన శింగనమలకు దారి లేకుండా పోతుందనే విమర్శలు విన్పిస్తున్నాయి. ప్రజల ప్రాణాలు పోతాయని తెలిసిన ప్రజా ప్రతినిధులు,అధికారులు పట్టించుకోక పోవడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తు తున్నాయని చెప్పవచ్చు.సిక్స్ వే పైన వాహనాలు ప్రజలు దాటుకుని పోయేటప్పుడు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే తప్ప స్పందించరా మీరు అంటూ పలువురు ఘాటుగానే ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఎదైనా ప్రమాదం జరిగితే ఎంతమంది ప్రాణాలు గాలిలో కలిసి పోతాయో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రమాదం జరిగినప్పుడు హడా వుడి తప్ప ప్రమాదాలు జరగకుండా నిలువరించలేరా అంటూ శింగనమల వాసులు అటు ప్రజా ప్రతినిధులను ఇటు అధికారులను ప్రశ్నిస్తున్నారు.ప్రజల ప్రాణాల మీదకు వస్తున్న ఈరహదారి బ్రిడ్జి సమస్యపై ఎవరు స్పందిస్తారో చూడాలి.

### మరి..వివరాలోకి వస్తే...




అనంతపురం జిల్లాలోని శింగనమలకు రాజకీయంగా ఎంతో పేరు,ప్రఖ్యాతులు వున్నాయి. ఓ సారి శింగనమల చరిత్రకు వస్తే ఇక్కడ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా శ్రీ ఋష్యశృంగ మహాముని మహర్షి గిరి పర్వతంపై తపస్సు చేసిన ప్రదేశం ఇక్కడ ఉండడం ప్రజలు అదృష్టంగా భావిస్తూ ఉంటారు. అలాగే దేశంలో ఎక్కడ లేని విధంగా శ్రీ గంపమల్లయ్య స్వామి కొండపై పూజారి ఎటువంటి సపోర్ట్ లేకుండా కిందకు దిగి దేవుడికి నైవేద్యం సమర్పించి పూజ విధానం చేయటం మండలంలోనే ఓ చరిత్ర అని చెప్పవచ్చును.తెలుగు రాష్ట్రాలలో సీతా,రామ,లక్ష్మణ స్వాముల ఏకశిలా విగ్రహంలు వుండటం అందులోను శ్రీరాముడు తన ఆత్మను తన చేతితో చూపిస్తూ వుండటం మరో విశేషంగా చెప్పుకుంటూ ఉంటారు. సలకం చెరువులో అర్థ రాధాకృష్ణ విగ్రహం ఉండడం మరో విశేషము.కల్లమడిలో అతి పురాతనచెన్నకేశవ స్వామి దేవాల యం చరిత్రలోను పేరుంది. శింగనమలలోని అతి పురాతనమైన మసూద్ స్వామి దర్గా వుంది. ఇలా చెప్పుకుంటూ పోతే కోకోల్లలుగా ఉన్నాయి. ఇక రాజకీయాల విషయానికొస్తే శింగనమల నియోజకవర్గంను గల్లీ నుండి ఢిల్లీ వరకు పేరు తెచ్చిన నీలం సంజీవ రెడ్డి,తరిమెల నాగిరెడ్డి ఈ నియోజకవర్గం వాసులేననీ చెప్పవచ్చును. శింగనమల మండలంలోని తరిమెల నాగిరెడ్డి కమ్యూనిస్టు పార్టీలో ఎంత పేరు ఉన్న తెచ్చుకున్నారు. శింగనమల నియోజకవర్గం వాసులైన నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి,రాష్ట్రపతిగా పదవులు పొందారు.పూర్వం రాజుల కాలం నుంచి కూడా శింగనమలకు ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి.

ఇంత గొప్ప చరిత్ర కలిగిన శింగనమల ఇప్పుడు సిక్స్ వే భూతంతో దారి లేకుండా పోతున్నదని శింగనమల వాసుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇక్కడున్న ప్రజాప్రతినిధులు,అధికారులలో చీమ కుట్టినంత స్పందన కూడా లేకపోవడంతో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే సిక్స్‌వే రోడ్డు నుండి శింగనమలకు వెళ్లడానికి, అనంతపురంనకు వెళ్లడానికి కనీసం బ్రిడ్జి కూడా లేకుండా కొండను తొలిచి రోడ్డును తీసుకెళుతున్నారు. దీంతో శింగనమల ఎక్కడ వుందిరా దేవుడా అని వెతుక్కునే పరిస్థితులు ఎర్పడ్డాయి. శింగనమలకు పోయేటందుకు ఓవైపు దారి మళ్ళించారు. అయితే తిరిగి శింగనమల నుండి అనంతపురంనకు సిక్స్ వే రహదారిలో కలవాలంటే జాతీయ రహదారి సిక్స్ వే రోడ్డుపైనే దాటుకుని వెళ్ళేలా అదికూడా శింగనమల దారి నుండి అరకిలోమీటర్ దూరంలోని శివపురం కొండవద్ద దాటుకునేలా ఎర్పాటు చేశారు.

అనంతపురం నుండి నాయనపల్లి క్రాస్ వరకు కూడా చిన్నచిన్న గ్రామాలకు సైతం బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టారు. అయితే శింగనమల నియోజకవర్గం మరియు శింగనమల మండల కేంద్రంనకు ఎంత చరిత్ర కలిగిన శింగనమలకు ఇక్కడ కనీసం చిన్నపాటి బ్రిడ్జికి కూడా నోచుకోక పోవడం దురదృష్టకరం.బ్రిడ్జి ఏర్పాటు చేయకపోవడంతో అసలు ఇక్కడ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి ఏర్పడుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సిక్స్ వే పైన దాటుకుని వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పోయే పరిస్థితులు ఎర్పడ్డాయి. ఇక్కడ ఎటువంటి సూచనా బోర్డులు గాని స్పీడు బ్రేకర్లు గాని ఎర్పాటు చేయలేదు. ప్రమాదం అని తెలిసిన కూడా రోడ్డుపై నుండి అటువైపు దాటుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ ప్రమాదం జరిగితే ఎంతమంది ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.వెంటనే స్పందించకపోతే శింగనమల క్రాస్ మరో తలగాచిపల్లిని గుర్తుకు చేస్తుందని వెంటనే స్పందించి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

## అమరజీవినికి ఘన నివాళులు అర్పించిన వైసిపి సమన్వయకర్త దీపిక వేణు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా హిందూపురం పట్టణంలో స్థానిక వైయస్సార్సీపి కార్యాలయంలో నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త దీపిక వేణు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దీపికమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు కోసం, ఒకే బాష - ఒకే రాష్ట్రం అనే నినాదంతో సుమారు 58 రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలు అర్పించిన మహాపురుషుడు అని అన్నారు. ఆయన మన రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, మండల, టౌన్ కన్వీనర్లు రాము, మన్సూర్ ఖాన్, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు ఇంచార్జులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో చిన్న మార్కెట్‌లో వున్న ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి ఆ మహనీయుని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి మా క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు దాసా సందేశ్, క్లబ్ మాజీ అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు, కళా హరి, టీజి సుబ్రమణ్యం, దాసా గంగాధర్, ఉపాధ్యక్షులు సుంకు శ్రీనివాసులు, ఎన్ఆర్ రఘు, కార్యదర్శి ఎం రాజేంద్ర గుప్త, కోశాధికారి టీఎస్ శశి కుమార్, సభ్యులు దేవేంద్ర గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్డుకు మరమ్మతులు..



మడకశిర, మేజర్ న్యూస్: మడకశిర మండల పరిధిలో గల భక్తరపల్లి లక్ష్మీ నరసింహ స్వామి, జిల్లేడుగుంట ఆంజనేయ స్వామి వార్ల జాతర ఉత్సవ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్న తరుణంలో ఈ జాతరకు అధిక సంఖ్యలో వచ్చి వెళ్లే భక్తాదులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు హరేసముద్రం రోడ్డులోని గతుకులు గుంతలు గల రోడ్డును భక్తాదుల సౌకర్యార్థం సర్పంచ్ కరియన్న తానే స్వయంగా దగ్గరుండి మరమ్మతులు చేయించారు గతకులు గుంతల రోడ్డును బాగు చేయించినందుకు జాతరకు వచ్చి వెళ్లే భక్తాదులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంది

### - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



గార్లదిన్నె మేజర్ న్యూస్అ నంతపురం క్యాంపు కార్యాలయంలో గార్లదిన్నె మండలంలో జరిగిన బస్సు-ఆటో ప్రమాదంలో మరణించిన పుట్లూరు మండలం,ఎల్లుట్ల గ్రామానికి చెందిన వారి బాధిత కుటుంబ సభ్యులు తో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని, ప్రభుత్వం నుంచి అందించే సహాయంలో ఎక్కడ రాజకీయ కోణం చూడమని పేర్కొన్నారు.బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్న వారి మాటలను నమ్మవద్దని కోరారు.రాజకీయాలు చేయకుండా,పేదల కోసం తపన ఉంటే ప్రభుత్వానికి వినతి చేయచ్చని చెప్పారు.

## జిల్లా స్థాయి రూరల్ ఫుట్ బాల్ టోర్నమెంట్ విజేత లేపాక్షి జట్టు



లేపాక్షి, మేజర్ న్యూస్ : స్థానిక ఎంజీఎం ఉన్నత పాఠశాల నందు శనివారం జరిగిన జిల్లా స్థాయి రూరల్ ఫుట్బాల్ అండర్ 16 బాలికల ఫుట్బాల్ జట్టు విజేతలుగా నిలిచినది. ఈ పోటీలు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అనంతపురం వారు నిర్వహించినారు లేపాక్షి జట్టు ఫైనల్స్ నందు హిందూపురం టౌన్ జట్టుపై విజయం సాధించింది లేపాక్షి జట్టుకు చెందిన పులమతి విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు అదేవిధంగా అండర్ 18 బాలికల ఫుట్బాల్ నందు లేపాక్షి జట్టు ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. అండర్ 16 ఫుట్బాల్ జట్టు వరుస విజయాలతో గత నాలుగు సంవత్సరాలుగా విజయాలను నమోదు చేసుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ చైర్మన్ దేవి అనిల్, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ట్రెజరర్ సీనియర్ ఫుట్ బాల్ ప్లేయర్ ఎస్ శేఖర్, సెక్రటరీ సలీం, అదేవిధంగా ఆర్డిటి ఫుట్బాల్ లీగ్ కోఆర్డినేటర్ కిషోర్, వ్యాయామ ఉపాధ్యాయులు లోక్నాథ్, రామాంజనేయులు, మహేష్, దీపక్ లు పాల్గొన్నారు.

# రాయలసీమ ఉద్యమ వికాసంలో కవులపాత్ర కీలకం..

### - రాయలసీమ మహాకవిసమ్మేళనంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు - బొజ్జా దశరథరామిరెడ్డి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాయలసీమ ప్రజలను చైతన్యవంతం చేయడంలో కవులు, కళాకారులు క్రియాశీలకమై ఉద్యమ వికాసంలో కీలక పాత్ర పోషించాలని రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆద్వర్యంలో స్థానిక యస్.యస్.బి.యన్ కలకాశాలలో జరిగిన రాయలసీమ మహాకవిసమ్మేళనంలో ముఖ్య అతిథి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు.

రాయలసీమ రత్నాలు పేరున నూటానలభై మంది వివిధ రంగాల రాయలసీమ ప్రముఖులపై సాగిన కవిసమ్మేళనంలో ఇందులో రాష్ట్రవ్యాప్తంగా కవులు పాల్గొని రాయలసీమ ప్రముఖులపై కవితా గానం చేసారు. ప్రారంభ సమావేశంలో అతిథిలుగా విచ్చేసిన జలసాధన సమితి అధ్యక్షుడు రామకుమార్ మాట్లాడుతూ అనంతపురం లాంటి వెనుకబడిన జిల్లాలలో కీలమైన హంద్రీనీవా కాలువల నిర్మాణం ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కోరారు. కేంద్రసాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత ప్రముఖ రచయిత బండి నారాయణ స్వామి మాట్లాడుతూ సమైఖ్యాధ్ర మత్తులో తరతరాలుగా రాయలసీమ మోసపోతూనే ఉందని సీమ సాహిత్యరంగంలో మరింత చలనం రావాలని కోరారు. ప్రముఖ రచయిత శాంతి నారాయణ మాట్లాడుతూ.. సీమ జీవితంలోని సంక్లిష్టతలను కవులు రచయితలు మరింత పదునుగా రికార్డు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో



రాయలసీమ విద్యావంతుల వేదిక అరుణ్, రత్నం, మానవత అమరనాథరెడ్డి, లోచర్ల విజయభాస్కరరెడ్డి , ఈశ్వరరెడ్డి తదితరులు ప్రసంగించారు. మల్లెల నరసింహ మూర్తి మాకు నదికావాలి పుస్తకాన్ని, కడప రామాంజినేయులు సద్దకంకి పుస్తకాన్ని ఆవిష్కరణ చేసారు. తిమ్మాపురం బాలకృష్ణారెడ్డి, మెట్టుపల్లె సుదర్శనరెడ్డిల స్మారకార్ధంకంగా జరిగిన ఈ కవిసమ్మేళనంలో భాగంగా రాయలసీమ జీవితం ఉట్టి పడేలా చిత్రకళా ప్రదర్శన కూడా కొనసాగింది. కవిసమ్మేళనంలో ఏలూరు యంగన్న, సడ్లపల్లి చిదంబరరెడ్డి, కల్లూరు ఆనందరావు, దామోదరరెడ్డి, నబీరసూల్ తదితర సీనియర్ కవులు పాల్గొన్నారు. కవులందరినీ ఘనంగా సత్కారం చేసారు. రాయలసీమ సాంస్కృతిక వేదిక కన్వీనర్ డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి కార్యక్రమం సమన్వయం చేసారు. వేదిక సభ్యులు రవికుమార్, నిర్మల, లోకన్న, నాగశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పించిన డియంహెచ్ఓ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ కార్యాలయం లో అమర జీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా .ఈ .బి.దేవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారి డా సుజాత , కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు , కార్యాలయ సిబ్బంది విజయ భాస్కర్ రెడ్డి , శ్రీనివాసులు , సురేష్ ,మల్లికార్జున ,పవన్ కుమార్ ,మొదలగువారు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : స్థానిక మండల కేంద్రమైన హీరేహాళ్ లో ఆదివారం శ్రీ నీలకంటేశ్వర స్వామి రథోత్సవం వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు. ఉదయం నుంచి మూల విరాట్ కు ప్రత్యేక పూజలు అభిషేకాలు, స్వామి వారికి అర్చకులు చేశారు. రథోత్సవంలో ముల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించి కొలువు తీర్చారు. ఉదయం నుంచి భక్తులు ఆలయంలో ప్రత్యేక హెూమాలు నిర్వహించారు. భక్తుల కోలాటం నడుమ రథోత్సవాన్ని యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రథోత్సవ కార్యక్రమాల నిర్వహిం చారు. రథోత్సవ కార్యక్రమానికి మండలం, నుంచి నలుమూలలే కాకుండా కర్ణాటకలోనే పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# గొర్తి సుధాకర్ దంపతులచే ఘనంగా శ్రీవారి కల్యాణోత్సవం

### - ఆకట్టుకున్న అన్నమయ్య నగర సంకీర్తనలు - భక్తాదుల మధ్య తనయుని జన్మదిన వేడుకలు





**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం అంటేనే భక్తితో పాటు పలువురికి దాతృత్వాన్ని పంచడంలో ముందు వరుసలో ఉంటారనడం లో ఎటువంటి అతిశయోక్తి లేదు. దైవ సంకల్పం సేవ గుణాలు అలవర్చుకున్న గొర్తి సుధాకర్ నాయుడు, గొర్తి భారతి దేవి దంపతులు ఈ కోవలేకే వస్తారు. తమకు కలిగిన వాటిలో పేదలకు సేవలందిస్తూ అమిత భక్తి ప్రభావం కలిగిన ఆ దంపతులు ఏ దేవాలయానికి వెళ్లిన అక్కడ స్వామివారి నిత్య పూజలకు ఉత్సవాలకు తామున్నామంటూ ముందుకు వస్తున్నారు. వారి సేవ గుణమే ఎందరినో చైతన్యవంతులను చేస్తోంది. ఆ ప్రముఖ సేవ తత్పరులే గొర్తి సుధాకర్ ఆయన సతీమణి గొర్తి భారతీదేవి. వీరి సారథ్యంలో పట్టణంలోని ప్రముఖ పురాతన దేవాలయంగా ప్రసిద్ధి పొందిన చెన్నకేశవ స్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం తమ కుమారుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ ఉత్సవాలను నిర్వహించారు.

### ఘనంగా హర్షవర్ధన్ చౌదరి జన్మదిన వేడుకలు....

ప్రముఖ సామాజిక సేవకులు, పేదల ఆకలి తీర్చే గొర్తి సుధాకర్ నాయుడు, గొర్తి భారతి ల తనయుడు గొర్తి హర్షవర్ధన్ చౌదరి జన్మదిన సందర్భంగా చెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీవారి కల్యాణోత్సవం అనంతరం దేవాలయం నందు జన్మదిన వేడుకలు భక్తులు శ్రేయోభిలాషుల మధ్య నిర్వహించారు.ఆకట్టుకున్న అన్నమయ్య సంకీర్తనలు.... దేవాలయము నందు శ్రీవారి కళ్యాణ్ ఉతవాన్ని పురస్కరించుకొని అన్నమయ్య కీర్తనలు పుల్లయ్య మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మీరు ఆలపించిన కీర్తనలు భక్తులను కనువిందు చేసింది. అన్నమయ్య కీర్తనలు గొర్తి సుధాకర్ నాయుడు దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

### అన్నదానం ఏర్పాటు....

శ్రీవారి కల్యాణోత్సవంతో పాటు, గొర్తి సుధాకర్ నాయుడు గొర్తి భారతి దంపతుల తనయుడు హర్షవర్ధన్ చౌదరి జన్మదినాన్ని పురస్కరించుకొని దేవాలయ ఆవరణమునందు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు, పేదలు పాల్గొన్నారు.

# ధర్మవరం నియోజకవర్గంలో వైసీపీకి గట్టి షాక్

**-శ్రీరామ్ సమక్షంలో టీడీపీ లోకి చేరిక**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలో మరోసారి వైసీపీకి గట్టి షాక్ తగిలింది. ఓ వైపు సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి పార్టీల నాయకులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా.. వైసీపీ సానుభూతిపరులు ఎక్కడా పోటీకి నిలబడే సాహసం కూడా చేయలేదు. తాజాగా ధర్మవరం నియోజకవర్గంలో పలు ప్రాంతాలకు చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ధర్మవరం మండలోని చింతలపల్లికి చెందిన 60 కుటుంబాలు పట్టణంలోని 32వ వార్డుకు చెందిన 50కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. అనంతపురంలోని పరిటాల క్యాంప్ కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ వీరందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒ?క్కరికీ తగిన గుర్తింపు ఉంటుందని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహేష్ చౌదరి, రాయపాటి శివానంద తదితరులు పేర్కొన్నారు.

**పార్టీలోకి చేరిన వారి వివరాలు...** చింతలపల్లి పంచాయతీకి చెందిన దాసరి రామయ్య, దాసరి లక్షయ్య, సాకే తిక్కయ్య, చిన్న నరసింహులు, నరేష్, రెడ్డెప్ప, యర్రప్ప, బేల్దారి వెంకటరాముడు, పెద్ద వీరనారప్ప, ఆదెప్ప, బత్తుల కాశప్ప, శంకర, ఆది తదితులు ఉన్నారు. 32వ వార్డుకు చెందిన వారిలో తలారి రమేష్, విశ్వనాథ్, సాయికుమార్, రాజేష్, నరేష్, నాగేంద్ర, తాతయ్య, నిమ్మల జనార్ధన, నిమ్మల రామాంజినయ్నేలు, రాజు, బాష, ధీనీష్, భూషణ్, చెంద్రాయుడు, వెంకట్రాముడు, క్రిష్ణమూర్తి, రాజు, షాకీర్, పెంకుంచనుడు లక్ష్మినారాయాణ, క్రిష్ణ ముర్తి, దాసరి రామాంజినాయులు, బాలక్రిష్ణ, పోలంకి సత్యనారాయణ, సుధీర్, రామస్వామి, కాశీం, అసిఫ్ తదితరులు ఉన్నారు..

# ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి చెరువుకు నీరు తీసుకొస్తాం

**-నూతన సాగునీటి సంఘం సభ్యులతో టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్**
**-కూటమి పార్టీల సానుభూతిపరులు ఏకగ్రీవంగా ఎన్నికల్లో గెలవడంపై హర్షం**
**-ఆయకట్టు రైతులకు ఏ కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదేనన్న శ్రీరామ్**



**బత్తలపల్లి, మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు నీరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. నియోజకవర్గంలో జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల్లో గెలుపొందిన నూతన సభ్యులు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి పార్టీలకు చెందిన సానుభూతిపరులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఎక్కడా గొడవలు లేకుండా సామరస్యపూర్వకంగా ఎన్నికలు జరగడం హర్షనీయమన్నారు. అయితే నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్ష్యులు, టీసీ మెంబర్లు ఎంతో బాధ్యతగా పని చేయాల్సి ఉంటుందన్నారు. రైతు సాగు చేసిన ప్రతి పంటకు సరైన దిగుబడి తీసుకుని, లాభాలు వచ్చే విధంగా మీరే చొరవ తీసుకోవాలన్నారు. ఇంకా నీరు అందని చెరువులకు వచ్చే రెండు మూడేళ్లలో శాశ్వతంగా నీరు వచ్చే మార్గాలను అన్వేషిస్తున్నట్టు పరిటాల శ్రీరామ్ చెప్పారు. కార్యక్రమంలో బత్తలపల్లి క్లస్టర్ ఇంచార్జ్ సురేంద్ర నాయుడు, తెదేపా నాయకులు కట్టకిందపల్లి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు

## పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు

**-వైఎస్సార్‌సిపి నాయకులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన కృషిని ఒక్కసారి గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల పట్టణ మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, టౌన్ కన్వీనర్ మేదర శంకర, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్తక వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి సుకుమార్ గుప్తా, అతావుల్లా, సత్తి, శివ, గంగోలి, లక్ష్మీనారాయణ, సుభాన్, చాంద్ భాషా, పతి నాయక్, యాదవ్, రామాంజనేయులు, ఆరిఫ్, చాంద్ భాషా మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఈసిఆర్ఆర్ సరస్వతి నిలయం – కళాజ్యోతిలో పద్మశ్రీ స్వర్గీయ ఘంటసాల వారి జయంతి వేడుకలను కళాజ్యోతిలో అంగరంగ వైభవంగా కమిటీ వారు నిర్వహించారు. సభ అధ్యక్షులుగా కళాజ్యోతి అధ్యక్షులు కుంటిమల నారాయణ, నిర్వహణగా కళాజ్యోతి కార్యదర్శి బాలకొండ రామకృష్ణ నడుమ జరిగింది. ముఖ్య అతిథిగా ధర్మవరం కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎస్ సమీవుల్ల పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ జయంతి వేడుకలు కళాజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతపురం, ధర్మవరం కళాకారు లైన హరిబాబు, భాలం శీన, వజుదుల్లా, బండారు మురళి, డాక్టర్ రవి కుమార్, శోభారాణి, రాజేశ్వరి ఘంటసాల పాటల కచేరి అందరినీ ఆకట్టుకుంది. ప్రతి గానం అభిమానుల్ని ఎంతో ఉత్తేజపరిచింది. ఈ కార్యక్రమం దాదాపు మూడు గంటల వరకు నిర్వహించారు. అభిమానులు తమకు తోచిన నగదును కూడా గాయకులకు అందజేశారు. ఈ ఘంటసాల జయంతి వేడుకలు ప్రతి ఒక్కరిని ముద్దుల్ని చేస్తూ, ఎంతో సంతోషాన్ని కలిగించాయని అక్కడి ప్రేక్షకులు, అభిమానులు వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం కళా జ్యోతిలో జరగడం ధర్మవరం పట్టణానికి కీర్తి తెచ్చిపెట్టిందని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాజ్యోతి ఉపాధ్యక్షులు సింగనమల రామకృష్ణ, డైరెక్టర్లు రాంప్రసాద్, మధుసూదన్, పళ్లెం వేణుగోపాల్, జగ్గా వేణుగోపాల్, రమేష్ బాబుతో పాటు అధిక సంఖ్యలో అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు చిత్రపటానికి
# నివాళులర్పించిన డిప్యూటీ తహశీల్దార్



**రాప్తాడు, మేజర్ న్యూస్:** మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆదివారం పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని డిప్యూటీ తహసిల్దార్ నరేష్ బాబు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ నరేష్ బాబు మాట్లాడుతూ తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం సాధించేందుకు పొట్టి శ్రీరాములు చేసిన మహోత్సవ పోరా టం మరువలేనిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పేపర్ శ్రీనివాసులు, వై సురేష్, విశ్వనాథ్ ,పూజారి అక్కులప్ప, వై సురేష్, నాగేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు, సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయం నందు అమరజీవి పొట్టిశ్రీరాములుకి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి కి నివాళులు అర్పించడమైనది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు ప్రమీల, గౌరవ మండల ఉపాధ్యక్షులు నాగ భూషణ్, ఎంపీడీవో నరేంద్ర కుమార్, మండల పరిషత్ ఉద్యోగులు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఉద్యోగులు, గ్రామ పంచాయితీ ఉద్యోగులు, పంచాయతి కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాత్రికేయ మిత్రులు పాల్గొనడం జరిగింది. ఆంధ్రులకు ప్రాంత, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవారు, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ఆంధ్ర రాష్ట్ర సాధనకై 56రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15వ తేదీన అసువులు బాసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుందామని వారి ఆశయాలను కొనసాగిద్దామన్నారు.

## అధికారులకు పట్టని అమరజీవి ఆత్మార్పణ దినం



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** తెలుగువారి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడడానికి ముఖ్య కారకులైన మన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను మండలంలో అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. తమిళ రాష్ట్రం నుండి ప్రత్యేక తెలుగు రాష్ట్రంగా ఏర్పడడానికి పొట్టి శ్రీరాములు తన జీవితాన్నే పణంగా పెట్టి సాధించి తెచ్చారు. ఆయన వర్ధంతి వేడుకలను ఆత్మార్పణ దినముగా ప్రతి యేడు డిసెంబర్ 15న అన్ని ఎంపీడీవో, కార్యాలయంలో నిర్వహించడం సర్వసాధారణం. అయితే ఈ సంవత్సరం మండల పరిషత్ అధికారులు ఆదివారం రోజు కావడంతో ఆత్మార్పణ దినం నిర్వహించలేదని తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆత్మర్పణ దినం నిర్వహించాలని ప్రత్యేక జీవో విడుదల అయినప్పటికీ మండల అధికారులు మరవడం పట్ల ప్రజలు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. రాష్ట్రం సాధించి పెట్టిన మహనీయుని వర్ధంతినే అధికారులు మరిచారంటే వారి నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థమవుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటువంటి నిర్లక్ష్యపు అధికారులపై ఉన్నత్తాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమర యోధులు బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన విప్లవకారుడు వడ్డెర జాతి ముద్దు బిడ్డ ఓబన్న విగ్రహం ఏర్పాటుకు గోరంట్ల వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు భూమి పూజకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కుంచపు అమర్ నాథ్ మెస్త్రీ రామంజినేయులు, గాలి శ్రీనివాసులు, వెంకటరమణ పల్లి డీలర్ సోము శేఖర్, నాగరాజు, నారాయణస్వామి, వెంకటేష్, సురేష్, అంజినప్ప, వెంకటరామప్ప, అంజి తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవికి ఘన నివాళి అర్పించిన తహశీల్దారు



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఆదివారం స్వాతంత్ర్య సమం౼యోధుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి నివాళులు అర్పిం చిన తాసిల్దార్ సురేష్ కుమార్. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, వీఆర్వోలు , వీఆర్ఏలు పాల్గొ న్నారు.

# యువ కవి చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం



హిందూపురం మేజర్ న్యూస్: అనంతపురంలో ఆదివారం జరిగిన రాయలసీమ మహాకవి సమ్మేళన సారథ్యంలో అనంతపురం కవుల సమ్మేళనంలో స్వీయ కవితా గానం చేస్తున్న హిందూపురం వాసి ఉపాధ్యాయుడు,శేఖర్ ట్యూషన్ అకాడమీ డైరెక్టర్, యువకవి పి. చంద్రశేఖర్ కు కళావేదిక తరపున ప్రముఖ కవి సల్లపల్లె చిదంబరరెడ్డి ఆత్మీయ సన్మాన పురస్కారాన్ని అందజేయడం జరిగింది. అదేవిధంగా చంద్రశేఖర్ కు మునుముందు మంచి భవిష్యత్తు ఉందని తెలియజేస్తూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, కవులు, కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# చిన్నజలాలపురంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని చిన్నజలాలపురం గ్రామంలో డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించినట్లు పంచాయితీ సర్పంచ్ గుజ్జల వెంకట్రాముడు, పంచాయితీ కార్యదర్శి మహాలక్ష్మి తెలియజేశారు. మండల అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టినట్లు, సర్పంచ్ గుజ్జల వెంకట్రాముడు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ పనులను పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించామని తెలిపారు. గ్రామ పరిసరాల్లో పెరిగిన కంపచెట్లు,పిచ్చి మొక్కలు, వ్యర్థాలను తొలగించామని తెలిపారు. డ్రైనేజీ కాలువలను శుభ్రం చేపయించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చేసిన నేపథ్యంలో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మాజీ ఆర్మీ జవాన్ భార్య మృతి

## – మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శ



నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ గ్రామానికి చెందిన తలారి ఆనంద్ (మాజీ ఆర్మీ జవాన్) భార్య భాగ్యలక్ష్మి (35) అనారోగ్యంతో ఉండగా గత రెండు రోజులుగా అనంతపురం ఓ ఆసుపత్రి కి అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకొన్న పుట్టపర్తి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదివారం నల్లమాడ గ్రామానికి చేరుకుని మృతురాలు భాగ్యలక్ష్మి భౌతిక ఖాయం సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మృతి చెందిన విషయాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎస్ ఆర్మీ జవాన్ ఆనంద్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఆయన భరోసా కల్పించారు. ప్రభు త్వం తరపున ఆనంద్ కుటుంబానికి రావాల్సిన సంక్షేమ పథకాలను వెంటనే వచ్చేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మృతు రాలు భాగ్యలక్ష్మి కి కుమారుడు, కుమార్తె ఉన్నారు. మాజీ మంత్రి పల్లె వెంట తెలుగుదేశం నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శబరిమలకు అయ్యప్ప భక్తుల పాదయాత్ర



తలుపుల, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కుమ్మరి పేటకు చెందిన రామస్వామి, ఉబ్బరవాండ్లపల్లి కి చెందిన మురళి స్వామి, కదిరికి చెందిన విజయభాస్కర్ లు అయ్యప్ప స్వామి మాలను ధరించి ఆదివారం పాదయాత్రగా శబరిమలకు బయలుదేరి వెళ్లారు. స్వామివారి ఇరుముడి అనంతరం అయ్యప్ప మాలదారులు నడుచుకుంటూ శబరిమలకు వెళ్తున్నట్లు తెలిపారు. పాదయాత్రగా వెళ్తున్న అయ్యప్ప మాలదారులపై స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా వారిపై ఉండాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుకోవడం జరిగింది. స్వామియే శరణమయ్యప్ప అంటూ పాదయాత్రను ప్రారంభించారు.

# చర్చికి మైక్ సెట్ వితరణ



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దేవలంతాండా లో గల విశ్వవాణి చర్చి కి రూ. 35 వేలు విలువైన మైక్ సెట్ ను ప్రముఖ పారిశ్రామికవేత్త ఎంజీ రెడ్డి సహకారంతో ఆదివారం ఎంజీ రెడ్డి యువసేన సభ్యులు సమరసింహారెడ్డి, వినోద్ కుమార్ లు చర్చి పాస్టర్ కళ్యాణ్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ తన చిన్ననాటి స్నేహితుడు పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన విజయకుమార్ రాజు జ్ఞాపకార్థం ఈ సహాయ సహకారం అందజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఎంజీ రెడ్డి తోపాటు వారి కుటుంబ సభ్యులకు యేసు ప్రభువు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలన్నారు. చర్చికి మైక్ సెట్ కోరిన వెంటనే స్పందించిన అందజేసిన ఎంజీ రెడ్డికి చర్చి పాస్టర్ తో పాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమంలో నాయకులు సమరసింహారెడ్డి, వినోద్ కుమార్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆశయ సాధనకు కృషి చేయాలి

## – క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ – నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ఘన సన్మానం

**ముదిగుబ్బ ,మేజర్ న్యూస్ :** గత శనివారం నిర్వహించిన సాగునీటి సంఘ ఎన్నికలలో అధ్యక్ష, ఉపాధ్యక్షులకు స్థానిక టిడిపి పార్టీ కార్యాలయ ఆవరణలో ఘనంగా సన్మానం నిర్వహిం చారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ మాట్లాడుతూ ఉన్న కొద్దిపాటి వనరుల సద్వినియోగం, ఆయకట్టుదారుల ఆర్థిక స్వావలంబన, భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకొని ప్రభుత్వ ఆశయ సాధనకు నీటి సంఘాల నూతన అధ్యక్ష, ఉపాధ్యక్ష, సభ్యుల సమన్వయంతో గల పాలక మండలి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పేర్కొ న్నారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన 11 నీటి సంఘాలు తెలుగు దేశం కైవసం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో నీటి సంఘాల అభివృద్ధికి చేయూత అందివ్వడం జరుగుతుందని సంఘ సభ్యులు సైతం దానికి తమ



వంతు సాయం అందించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. అనంతరం నూత నంగా ఎంపికైన సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో నారాయణస్వామి, చికెన్ తిరుపాల్, రంగయ్య, అశోక్, ఆనంద్, పలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# టిడిపిలోకి చేరిన పలు కుటుంబాలు



రొళ్ల మేజర్ న్యూస్:రొళ్ల మండల పరిధిలో గల దొడ్డేరి గ్రామంలోని పలు కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి..ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు అనంతరం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు త పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీ సత్యసాయి ట్రస్ట్ సభ్యుడు రత్నాకర్



కొత్తచెరువు మేజర్ న్యూస్: కొత్తచెరువు మండలం ఇల్లవెంకటం పల్లిలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం ఉదయం ఘనంగా ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యుడు ఆర్జే రత్నాకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పుట్టపర్తిలోని ధర్మశాల యాజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేదమంత్రాలు నడుమ వందల జంటలు ఒకటయ్యాయి. వీరిని ఆశీర్వదించడానికి వేల సంఖ్యలో జనాలు తరలివచ్చారు.

# షామీర్‌కు నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ అనంతసాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో పెనుగొండ దర్గా జాతీయ సమైక్యతా పురస్కారాల ప్రధానోక్షంలో భాగంగా పుట్టపర్తి షామీర్ కు నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డు లభించింది. దక్షిణభారతదేశంలో సుప్రసిద్ధిగాంచిన పెనుకొండ హజరత్ బాబాఫక్రొద్దీన్ దర్గా 752 వ ఉరుసు సందర్భంగా పెనుగొండ దర్గా సందల్ మహల్ సమీపంలో వంశపారంపర్య పీఠాధిపతి తాజ్ బాబా అధ్యక్షతన నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డు పురస్కారాల కార్యక్రమం ఆలిండియా టిప్పూ సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ఫారూక్ ఖాన్ అనంతసాహిత్య అకాడమీ అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా , ఆలిండియా సంయుక్త ఆధ్వర్యంలో పీఠాధిపతి తాజ్ బాబా ,నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డు అందుకున్నఖిద్మత్ ఎ ఖల్క్ చారిటబుల్‌బి ట్రస్ట్ సభ్యుడు జి ఎం డి షాకీర్ జాతీయ సమైక్యతా పురస్కారాలు ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం లో ఖిద్మత్ ఎ ఖల్క్ చారిటబుల్ ట్రస్ట్ షామీర్, అలీ, చాందు, నయాజ్ పాల్గొన్నారు. చారిటబుల్ ట్రస్టు ద్వారా చేసిన సేవలకు గుర్తింపుగా ఇది లభించిందని వారు తెలిపారు. అవార్డు లభించడంతో తమకు ఇంకా బాధ్యత పెరిగిందని వారు తెలిపారు.

# పొట్టి శ్రీరాములు సేవలకు భారత రత్న ఇవ్వాలి

## – ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్



బుక్కపట్నం మేజర్ న్యూస్ : అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి పురస్కరించుకుని బుక్కపట్నం మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణం లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్.ఈ సందర్భంగా మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయమని తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని , రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనని తెలియ జేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయనను భారతరత్నతో గౌరవించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వానికి ఒక సిఫారసు లేఖన అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు నర్సేపల్లి నాగభూషణ, అంబటి అశోక్ , సుంకు హరి పాల్గొన్నారు.

# మండలంలో జోరుగా సిపిఐ సభ్యత్వ నమోదు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలం లోని వడ్డిపల్లి, పోమే నాయక్ తండా, చంద్రాయుని పల్లి, బొంతల పల్లి, ఎర్రవల్లి తండా తదితర గ్రామంలో సిపిఐ శ్రేణులు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం చేపట్టారు. సిపిఐ పార్టీ ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడుతూ ఉంటుందని అటువంటి పార్టీలో సభ్యత్వం తీసుకోవడం ఆనందంతో పాటు అవసరం కూడా ఉందని సభ్యులు తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారిని ఉద్దేశించి మండల కన్వీనర్ రెడ్డప్ప మాట్లాడుతూ ఏదైనా సమస్య వస్తే పార్టీ అండగా ఉంటుందని బడుగు బలహీనవర్గాల సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆనంద్ పాల్గొన్నారు.

# సమస్య పరిష్కరించిన సర్పంచ్



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉబిచెర్ల పంచాయతీ గొర్ల వాండ్ల పల్లి యందు తాగునీటి పైపులైన్లు పగిలిపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడేవారు. సమస్యను సర్పంచ్ బికారి సాబ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందిస్తూ నూతన పైప్ లైన్ పనులు చేపట్టారు. సకాలంలో స్పందించి సమస్య పరిష్కారంకు కృషిచేసిన సర్పంచ్ బికారి సాబ్ కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఏటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు.

# క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలి - జిల్లా ఎస్పీ

**- క్రికెట్ ఫైనల్ పోటీలో హిందూపూర్ సబ్ డివిజన్ జట్టుపై జిల్లా ఏఆర్ ఆర్మ్డు రిజర్వ్డ్ జట్టు విజయం**

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకొని క్రీడా స్పూర్తితో ముందుకెళ్లాలని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ పేర్కొన్నారు. గత మూడు రోజులుగా జిల్లా పోలీస్ క్రీడాకారుల మధ్య స్పోర్ట్స్ అండ్ గేమ్ మీట్ లో భాగంగా క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఆదివారం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమీపంలోని వై జంక్షన్ వద్ద గల మైదానంలో హిందూపురం సబ్ డివిజన్ పోలీస్ జట్టు మరియు జిల్లా డిఏఆర్ ఏఆర్ జట్టు ఫైనల్ పోటీల్లో తలపడ్డాయి. ప్రారంభపు మ్యాచ్ లో హిందూపురం సబ్ డివిజన్ పోలీస్ జట్టు 15 ఓవర్లలో 105 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ దిగిన డిఏఆర్ ఎఆర్ ఆర్మ్ రిజర్వ ఢ్ జట్టు , హిందూపురం, సబ్ డివిజన్ జట్టుపై 11 ఓవర్లలోనే 105 పరుగులు సాధించి ఫైనల్ లో విజయం సాధించింది. ఏఆర్ జట్టులో టాప్ స్కోరుగా అంబ్రిష్



47 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఈ ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ఫైనల్ పోటీల్లో తలపడ్డ పోలీస్ క్రీడాకారుల ఇరు జట్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ శరీరదృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని పోలీసుల నిత్య జీవితంలో క్రీడలు కూడా ఒక భాగం



అన్నారు. ఇరుజట్లు క్రీడాకారులు బాగా ఆడారని ప్రతి ఒక్కరు గెలుపు ఓటములు సమానంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్, ఆర్ఐలు వలి, మహేష్ ఆర్ఎస్ఐలు వీరన్న, వెంకటేశ్వర్లు, ప్రదీప్ సింగ్, పీఈటీలు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, ఏఆర్ పోలీస్ సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు


# ఆయుష్..నమ్మకమైన వైద్యం

**- అపోహలకు తావులేని ఔషధం... - అలోపతి వైద్యులకు ఏమాత్రం తీసిపోని వైద్య విద్య...**

**- దాడుల విషయంలో వెంటనే స్పందించిన ఆయుష్ కమిషనర్.. రిజిస్ట్రార్**

**- ఆయుష్ శాఖ ఎలాంటి చట్టాలు అమలు చేసినా.. తూ.చ. తప్పకుండా పాటిస్తాం.. డాక్టర్. పోగుల కుమారయ్య. రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూమియోపతి ఫిజీషియన్స్. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ. ఆంధ్రప్రదేశ్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆయుర్వేద.. హెూమియో.. యోగ.. సిద్ధ.. న్యాచురోపతి.. మేలిమి కలయిక. ఈ సనాతన వైద్యాని కి ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయుష్ గా నామకరణం చేస్తూ ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేసింది. రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా కమిషనర్ ఈ వైద్య విధానాన్ని పర్యవేక్షిస్తూ ఉంటారు. తరుణ, దీర్ఘకాలిక జబ్బులకు దీటైన వైద్యంగా ప్రచుర్యం పొందుతున్న ఆయుష్ వైద్య విధానానికి సంబంధించి జరిగిన కొన్ని సంఘటనల పట్ల ప్రధానంగా ఆయుర్వేద, హెూమియో వైద్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆయుష్ ఎంతో నమ్మకమైన వైద్యమని వైద్యులే కాదు ఎన్నో దీర్ఘకాలిక జబ్బుల ద్వారా స్వాంతన పొందిన రోగులు కూడా స్పష్టం చేశారు.. చేస్తున్నారు.





**దాడుల విషయంలో వెంటనే స్పందించిన ఆయుష్ కమిషనర్.. రిజిస్ట్రార్..**

అసలు అపోహలకు ఏమాత్రం ఆస్కారం లేని ఆయుర్వేద మందుల విషయంలో ఇటీవల కాలంలో కొన్ని ఆరోపణలు వ్యక్తమయ్యాయి. అయితే.. ఎలాంటి అపోహలకు ఆయుష్ మందులలో ఆస్కారం లేదని వైద్య నిపుణులు అనేక సందర్భాల్లో పునరుద్ఘాటించారు. గత నెలలో అనంతపురం జిల్లా కేంద్రంలో ఉన్న పలు ఆయుర్వేద వైద్యశాలలపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. అయితే టెక్నికల్ గా విజిలెన్స్ అధికారులు ఆయుష్ మందలకు సంబంధించిన నిపుణులను కాకుండా అలోపతి డ్రగ్ కంట్రోల్ అధికారులను తీసుకెళ్లడం వల్ల ఆయుర్వేద మందుల నాణ్యతను సరిగా అంచనా వేయలేకపోయారన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇదే విషయాన్ని ఆయుష్ వైద్యులు రాష్ట్ర కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన కమిషనర్ హుటాహుటిన పలు ఆదేశాలను జారీ చేశారు. ఆయుష్ రిజిస్ట్రార్ కూడా ఆ ఆదేశాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవడంలో ఎంత చొరవ చూపడంతో ఆయుష్ వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. ఎంతో సనాతనమైన ఆయుష్ వైద్యం పట్ల ఎలాంటి అపోహలు లేవని నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలోనే ఉమ్మడి అనంతపురం జిల్లాలో నాణ్యమైన మందులు ఇవ్వడం జరుగుతోందని వారు స్పష్టం చేశారు.

**కోవిడ్ ఘటనే ప్రబల ఉదాహరణ..**

ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్ మహమ్మారి సృష్టించిన భయానకం ఎవరు మర్చిపోలేరు. అలాంటి విపత్కర పరిస్థితుల్లో ఆయుష్ లోని ఆయుర్వేద, హెూమియోపతి వైద్యాలు ప్రజలకు అందించిన సేవలు మరువలేనివి. రోగనిరోధక శక్తిని పెంపొందించుకునేందుకు ఎంతోమంది ఆయుర్వేద వైద్యాన్ని ఆశ్రయించారు. అదే క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హెూమియోపతి మందులను దేశవ్యాప్తంగా సరఫరా చేయించిన విషయం మరిచిపోలేనిది. అంతేకాదు ప్లేగ్, కలరా, మెదుడువాపు, డెంగ్యూ ఎన్నో జబ్బులకు చక్కటి ఔషధాన్ని అందించింది. అంతటి బృహత్తరమైన వైద్యం ఆయుష్ సొంతం.

**అలోపతికి ఏమాత్రం తీసిపోని ఆయుష్ వైద్య విద్య..**

అలోపతి వైద్యులకు ఆయుష్ వైద్యులకు ఎలాంటి వ్యత్యాసం లేదు. అలోపతి వైద్యుల మాదిరిగానే ఆయుష్ వైద్యులు కూడా నీట్ అర్హత పొంది, ఆయుష్ కోర్స్ కౌన్సిలింగ్ ద్వారా సీటు సంపాదించి ఐదున్నర సంవత్సరాలు చదివి ఆపై మూడు సంవత్సరాలు ఎం.డి పూర్తి చేసి వైద్య వృత్తిని ప్రారంభిస్తారు. అలోపతి వైద్యులకు.. ఆయుష్ వైద్యులకు ఏమాత్రం తేడా లేదు. దీర్ఘకాలిక జబ్బులకు దీటైన (దుష్ప్రభావాలు లేని) వైద్యం ఆయుష్ లోనే లభిస్తుందని అనేక సందర్భాల్లో ఎంతో పేరెన్నికగన్న అలోపతి వైద్యులు కూడా చెప్పిన విషయం విధితమే.

ఆయుష్ శాఖ ఎలాంటి చట్టాలు అమలు చేసినా.. తూ.చ. తప్పకుండా పాటిస్తాం.. డాక్టర్. పోగుల కుమారయ్య. రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూమియోపతి ఫిజీషియన్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ. ఆంధ్రప్రదేశ్

ప్రజలకు మెరుగైన వైద్యం అందించి వారికి స్పందన చేకూర్చడమే ఆయుష్ వైద్యుల ప్రధాన కర్తవ్యం. ఆయుష్ శాఖ ద్వారా ఎలాంటి చట్టాలు అమలు చేసిన వాటిని తూ.చ. తప్పకుండా పాటిస్తాం. ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఆయుష్ వైద్యుల ఆత్మస్థైర్యం దెబ్బతినే విధంగా ఇటీవల జరిగిన సంఘటనలు ఉన్నాయి. అయితే ఆయుష్ కమిషనర్, రిజిస్ట్రార్ స్పందించిన తీరు ఎంతో హర్షణీయం. వారికి ఆయుష్ వైద్యుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం. మేము ఎవరికి, ఏ అధికారులకు తాము వ్యతిరేకం కాదు. 1970 యాక్ట్ కు లోబడి ఆయుర్వేద డాక్టర్లు వృత్తిని నిర్వహిస్తున్నారు. ఎక్కడ చట్ట వ్యతిరేకంగా ఆయుర్వేద వైద్యులు ప్రవర్తించడం లేదు. ఆయుష్ శాఖ ద్వారా ఎలాంటి చట్టాలు అమలు చేసిన వాటిని తూ.చ. తప్పకుండా పాటిస్తామని డాక్టర్ పోగుల కుమారయ్య పునరుద్ఘాటించారు.

## వికలాంగుల సమస్యలపై బహిరంగ సభను విజయవంతం చేయండి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని వచ్చే నెల జనవరి 10న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న బహిరంగ సభకు పెద్ద ఎత్తున వికలాంగులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఏపీ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటి జెఏసి వ్యవస్థాపక అధ్యక్షులు జె.ఓబుళరాజు, రాష్ట్ర అధ్యక్షులు కొడవండ్ల నరేష్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ సభ కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆయకట్టు రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తా..

**- లేపాక్షి పెద్ద చెరువుసాగునీటి సంఘం సిటీ ఆంజనేయులు**

లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి సాగునీటి పెద్ద చెరువు ఆయకట్ట రైతుల సంక్షేమం కోసం తమవంతు కృషి చేస్తానని లేపాక్షి పెద్ద చెరువుసాగునీటి సంఘం తాజా అధ్యక్షుడు సిటీ ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాజాగా లేపాక్షి పెద్ద చెరువు సాగునీటి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా సిటీ ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా గంగిరెడ్డి ఎన్నికైన సందర్భంగా ఆదివారం లేపాక్షి ఆలయ అన్నదాన కమిటీ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో రైతులందరూ సాగునీటి సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషమని రైతులందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద చెరువు సాగునీటి నీరంతా రైతుల పొలాల్లోకి సక్రంగా వెళ్లి పంటల సక్రంగా పండే విధంగా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. భద్రంగా పెద్ద చెరువు కట్ట, తూములు, మరవలు, ఆయకట్టు కింద నీటి సరఫరా అయ్యే పిల్ల కాలువలు నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ కనబరస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి మండలం కన్వీనర్ ఈ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, నాయకులు సూర్య ప్రకాష్ జయరామప్ప, నరసింహా రెడ్డి, శంకర్, శ్రీరామప్ప, గోవింద్ హెూటల్ బసప్ప, రాజన్న, టిడిపి నాయకులు తదితరులు సిటీ ఆంజనేయులు, గంగిరెడ్డిలకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.



# జైలును సంస్కృతి మార్పుకు కేంద్రంగా మార్చండి

## - భగవాన్ భాయ్




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జైలును సంస్కృతి మార్పుకు కేంద్రంగా మార్చాలని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం బ్రహ్మకుమార్ భగవాన్ భాయ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సబ్ జైల్లో రాజస్థాన్లోని మౌంట్ అబూ నుండి ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరయ్య విశ్వవిద్యాలయం నుండి బ్రహ్మకుమారు భగవాన్ భాయి ఆధ్యాత్మిక పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది జైలు కాదు అని సంస్కరణోద్యమము అని,మిమ్మల్ని మీరు మెరుగుపరుచుకోవడానికి ఇందులో మీరు ఉండడం జరిగిందని తెలిపారు. పగ తీర్చుకునే బదులు మనల్ని మనం మార్చుకోవాలని తెలిపారు. జీవితములో ఎప్పుడూ కూడా మంచి, దృఢమైన సంకల్పం, ఇతరులకు సేవ చేయడం లాంటి కార్యక్రమాలే శాశ్వతం అని తెలిపారు. మీ ప్రవర్తనలో మార్పు వచ్చినప్పుడే సమాజంలో మంచి జీవితాన్ని గడుపుతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ శాంతి, దయ, క్షమాపణ, ఇతరులకు సేవ చేయడం, ఇతరులను ఆదుకోవడం లాంటి కు అలవాటు పడాలని తెలిపారు. మనం మంచి వాటికే అలవాటు పడాలని చెడును పూర్తిగా తొలగించాలని తెలిపారు. మనిషిలోని దుర్గుణాలు దుర్మార్గాలు మనల్ని పేదలుగా మార్చుతాయని తెలిపారు. జీవితంలో సద్గుణాలు లేకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. మానవ జీవితం ఎంతో విలువైనదని తెలిపారు. జీవితములో పనికిరాని పనులు చేసి తమ జీవితాన్ని వృధా చేయకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరూ జీవితములో మంచి మార్పు తీసుకుని రావడానికి మాత్రమే ప్రయత్నం చేయాలని తెలిపారు. ప్రతి మనిషిలో కామం, క్రోదం,లోపం,అనుబంధం, అహంకారం, అసూయ, ద్వేషం మొదలైన చెడులను మన జీవితము నుండి తరిమి కొట్టాలని తెలిపారు. ఖైదీలుగా మీరందరూ కూడా గతాన్ని మరిచిపోయి భవిష్యత్తు గురించి ఆలోచించాలని తెలిపారు. మీ కుటుంబం కోసం బ్రతకాల్సిన అవసరం ఇప్పుడు ఉందని తెలిపారు. మానవజన్మ మంచి పనులు చేయడానికి మాత్రమే మనము ఉన్నామని చెడు పనులు ఎటువంటి పరిస్థితుల్లో చేయరాదని తెలిపారు. అనంతరం సబ్ జైలు సూపర్డెంట్ బ్రహ్మారెడ్డి ఇటువంటి కార్యక్రమాలకు మా సభ్యులకు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలుపుతూ, మా ఖైదీలలో మంచి మార్పు తీసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని తెలుపుతూ ప్రత్యేకంగా ప్రజాపిత బ్రహ్మకుమారి సంఘమునకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి, రాజయోగ సేవ కేంద్రం కోఆర్డినేటర్ రాధా మెహందీ, జైలు సిబ్బంది శివరామకృష్ణ, శివ నాగేశ్వర్, శ్రీనివాసులు బాయి, సుధాకర్ బాయ్, బి కే క్రాంతి భాయ్, బి కే రాజు భాయ్, అశోక్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి ఉద్యోగుల ఆత్మీయ సమావేశం.. ఘనగా సన్మానం





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వాల్మీకులు ఒకరికొకరు సహకరించుకుని అభివృద్ధిలో ముందుకు వెళ్లాలని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు పిలుపునిచ్చారు. గోరంట్ల పట్టణంలోని సరస్వతి విద్యా మందిర్ లో ఆదివారం జిల్లా వాల్మీకి ఉద్యోగుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో నరేంద్ర కుమార్, వాల్మీకి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, ఉద్యోగ సంఘం అవార్డు గ్రహీత విజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వాల్మీకి ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీలుగా ప్రకటించేంతవరకు వాల్మీకులు కలిసికట్టుగా ఉండి ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని తెలిపారు. వాల్మీకులు ఆర్థికంగా, సామాజికంగా ప్రతి ఒక్కరూ ఎదగాలని తెలిపారు. గ్రామంలో సమావేశం నిర్వహించి మన పిల్లలకు ప్రయోజకులను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు లక్ష్మీనారాయణ, బూజిలి సర్పంచ్ రామాంజనేయులు, మురళి, నారాయణస్వామి, నరసింహులు, రంగనాథ్, అశ్వత్ తప్ప, శంకరప్ప, క్రిష్టప్ప, మూర్తి, పాలసముద్రం నరసింహులు, బెల్లాల చెరువు చంద్ర, నరేష్, జయరాం, వెంకటేష్, నరేంద్ర, లక్ష్మి నర్సప్ప, శ్రీనివాసులు, హరి, ఆంజనేయులు, ఆదినారాయణ, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# డిపిఓలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

## - పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఏ.ఆర్ అదనపు ఎస్పీ, ఏ.ఆర్ డీఎస్పీలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డిలు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలు, ప్రాణత్యాగం గురించి కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా చేసుకొని విధుల్లోపునరంకితం అవుదామని ఏ.ఆర్ అదనపు ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాముడు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బూల్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, ఆనంద్, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుని పుట్టినరోజు వేడుక



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్ర చౌదరి పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక ఆర్డిటి బుద్ధి మాన్య వికలాంగుల పిల్లల మధ్య కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోయపాటి అప్ప స్వామి, గంటాపురం యూత్ ఐకాన్ నెట్టెం అశోక్, ధర్మవరం చిన్న యాదవ్, ఫైర్ స్టార్ బాబు, ఇర్షాద్, దివాకర తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు



## - సిఎస్డిటి లక్ష్మీదేవి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరి జీవి పొట్టి శ్రీరాములు అని సిఎస్డిటి లక్ష్మీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేష్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్డిటి తో పాటు డిప్యూటీ తహశీల్దార్ సునీత, రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్ అంపయ్య, జూనియర్ అసిస్టెంట్ వరప్రసాద్, నరేష్ కుమార్ రెడ్డి, డిప్యూటీ ఏఎస్ఓ. గోపాల్ తో పాటు సిబ్బంది పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ దృఢ సంకల్పం, అకుంఠిత దీక్ష ఉంటే ఏదైనా సాధించవచ్చునని పొట్టి శ్రీరాములు నిరూపించడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్షతో ప్రాణం త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని తెలుపుతూ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. వారి ప్రాణ త్యాగంతో ఏర్పడిన రాష్ట్రాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకొని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత ప్రతి పౌరుడికి ఉందని తెలిపారు.

# ప్రాథమికోన్నత పాఠశాలలను యథావిధిగా కొనసాగించాలి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సంస్కరణల పేరుతో ప్రాథమికోన్నత పాఠశా లలను మూసి వేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఏ పి టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం 1938 జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బడా.హరిప్రసాద్ రెడ్డి, కాలువ. సురేంద్ర కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాలా వరకు గ్రామీణ ప్రాంతాలలోని విద్యా ర్థులు విద్యకు దూరం అయ్యే పరిస్థితి వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా ప్రాథమికోన్నత పాఠశా లలు ఉన్నత పాఠశా లలకు 10 కిలోమీ టర్లు దూరంలో వున్నాయి. ఐదు కిలో మీటర్లు పైన దూరం వున్న ప్రాథమికోన్నత పాఠశాలలను యదా విధిగా కొనసాగిం చాలని , 30 మంది పైన విద్యార్థులు వుండి ఉన్నత పాఠశాలలు 5 కిలోమీటర్లు దూరం లో వున్న ప్రాథమికోన్నత పాఠశాలలను యదా విధిగా కొనసాగిం చాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కోరారు. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ఆలోచించాలని విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.



## ఎమ్మెల్యేను కలిసిన సాగునీటి సంఘం అధ్యక్ష,ఉపాధ్యక్షులు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం తరిమెల సాగునీటి సంఘం అధ్యక్షులు చంద్రాయుడు, ఉపాధ్యక్షులు దండు లక్ష్మీనారాయణ సాగునీటి సంఘాల ఎన్నికల్లో గెలుపొందిన సం దర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ని మర్యాద పూర్వకంగా కలిశారు.గెలుపొందిన వారికి ఎమ్మెల్యే శ్రావణి శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు తెలాయజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, పెద్దిరెడ్డి, నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, మాజీ ఎంపీటీసీ కుల్లాయప్ప, మాజీ జెడ్పిటిసి తరిమెల రామకృష్ణ, చిన్న ఆంజనేయులు, శింగనమల నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, మండల తెలుగు యువత అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, దండు ప్రకాష్, పుల్లయ్య,చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు వర్ధంతి



తాడిమర్రి మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురము ఆదినములో పనిచేయుచున్న శాఖా గ్రంథాలయము తాడిమర్రి నందు గ్రంథాలయంధికారి శ్రీ డి. శీనా నాయక్ ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు గారి వర్ధంతి సందర్బంగా పొట్టిశ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది. అనంతరం గ్రంథాలయంధికారి పాఠకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సిద్ధికై ఆత్మార్పణ చేసిన ఆంధ్రుడు "అమరజీవి" శ్రీ పొట్టి శ్రీరాములు. భారతదేశమున భాషాప్రయుక్త రాష్ట్రాలకు సైతము శ్రీకారము చుట్టిన మహానుభావుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని శ్రీ పొట్టి శ్రీరాములు సిసలైన గాంధేయవాది. గాంధీజీ వలె నిస్వార్ధ దేశభక్తుడు, నిరాడంబరుడు, త్యాగశీలి, కార్యదీక్షాపరుడు. తన ఆశయ సిద్ధికి ప్రాణములను సైతము లెక్క చేయని సాహసి. హరిజనోద్ధరణకు, పతిత జనోద్ధరణకు, సాంఘిక సేవకు ఆయన చేసిన సేవ చిరస్మరణీయమైనది అని తెలియజేసారు. ఈ కార్యక్రమలోఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు గుమ్మడం ఓబుళపతి గ్రంథాలయ పాఠకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా వ్యాప్తంగా పోలీసులు గ్రామాలలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన చేశారు. ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు వెళ్లి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో జరుగుతున్న సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని...మొబైల్ కి ఎలాంటి లింకులు వచ్చిన, కాల్ చేసి ఓటిపిలు చెప్పమని అడిగిన ఎవరికి చెప్పవద్దని తెలిపారు. మీ అకౌంట్లో నుండి డబ్బులు మాయమైనా లేదా ఇతర సైబర్ మోసాలలో చిక్కుకున్నా వెంటనే 1930 డయల్ చేసి లేదా %షఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. అంతేకాకుండా... ఆపద సమయాలలో మరియు అసాంఘిక కార్యకలాపాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు డయల్- 100/112 సేవలు ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు.

### ఒక లక్ష్యం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన

## మహనీయుడు పొట్టిశ్రీరాములు..

### – పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత...



**రామగిరి మేజర్ న్యూస్:** ఒక లక్ష్యం కోసం ప్రాణాన్ని సైతం త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులతో కలసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ మన భారతదేశంలో స్వాతం త్రం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారని.. అందుకే వారిని నేటికీ గుర్తుంచుకుం టున్నామన్నారు. అలాగే మన ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మార్పణం ప్రతి ఒక ఆంధ్రుడు గుర్తుంచుకుం టారని అన్నారు. పోరాటం అంటే కత్తులతో చేయాల్సిన అవసరం లేదని.. శాంతియుతంగా కూడా చేసి గెలవచ్చన్నది పొట్టి శ్రీరాములు నిరూపించారన్నారు. తెలుగు వారంతా కలిసి ఒక రాష్ట్రంలో ఉండాలని ఆయన పరితపించా రన్నారు. దురదృష్టవశాత్తు తెలుగు రాష్ట్రం విడిపోయినా.. రెండు తెలుగు రాష్ట్రాల వారు ఎప్పటికీ కలిసే ఉండాలని పరిటాల సునీత ఆకాంక్షించారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలి

### – జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రతీ ఒక్కరూ రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని వాహన చోదకులను పోలీసులు కోరారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ చేపట్టి రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. హెల్మెట్, సీట్ బెల్టు ధరించని వారిపై... త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని కోరారు.

## కాశి నాయన క్షేత్రంలో అన్నదానం

తాడిమర్రి మేజర్ న్యూస్ : మండల క్షేత్రము లో శ్రీ కాశీనాయన క్షేత్రంలో ఎర్రమల భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మాజీ మండల అధ్యక్షుడు ఎర్రమల రాయణ స్వామి వర్ధంతి పురస్కరించిన కాశీ నాయన క్షేత్రము అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా పేదలకు పండ్లు వస్త్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ మాజీ మండలాధ్యక్షుడు ఎర్రమల నారాయణస్వామి మండలానికి చేసిన సేవలు మర్చిపోలేను ఆయన భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన ఆశయాలు సిద్ధాంతాలు మనం అమలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వై మురళి గౌడ్ వై రామకృష్ణ గౌడ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





## అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శం – ఎస్పీ వి రత్న

### జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన ప్రాణ త్యాగం తెలుగు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారని జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ అన్నారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గారు తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, 1952 డిసెంబర్ 15 న ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు అన్నారు. మహాత్మా గాంధీజీ చేపట్టిన ఉద్యమాల ప్రభావంతో దేశ స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కోసం అయన చేపట్టిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు పునాది రాయి వేసిన వ్యక్తి శ్రీరాములు అని తెలిపారు. మద్రాస్ రాష్ట్రంలో తెలుగు ప్రజలకు స్వంత రాష్ట్రం కావాలనే ఆకాంక్షతో ఆయన నిరాహార దీక్ష ప్రారంభించారన్నారు. 58 రోజుల పాటు దీక్ష చేసి 1952 డిసెంబర్ 15 న తన ప్రాణాలను పొట్టి శ్రీరాములు త్యాగం చేశారని, అనంతరం కేంద్ర ప్రభుత్వం తెలుగు ప్రజల ఆకాంక్షలను గుర్తించి 1953 లో ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని జిల్లా ఎస్.పి వివరించారు. పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల కోసం చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని ఎస్పీ తెలియజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఏ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు , ఆర్ఐ వలి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## వృత్తిమాదే.. హక్కు మాదే!!

### – మా కడుపు కొట్టాలని చూస్తే రాష్ట్ర ఉద్యమాలు చేపడతాం

### – నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :కదిరి పట్టణంలో దాదాపు 130 బార్బర్ షాపులు ఉన్నయని, ఈ ఉట్టి లోకి కొంతమంది కార్పొరేట్ హంగు, ఆర్భాటాలతో సెలూన్ షాపుల పేరుతో ప్రవేశించాలని చూస్తున్నారని వారిని అడ్డుకుంటామని వృత్తి మాదే ..హక్కు మాదే అంటూ నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు మీడియాతో ఆ సంఘ నాయకులు మాట్లాడారు. మా వృత్తి పట్ల ఆదరణ పెరిగిందని మా వృత్తిలో ఆదాయం బాగా వస్తుందని ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని పిలిపించుకొని న్ షాపుల పేరుతో మా కడుపు కొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎంతవరకు సమంజసమని న్యాయబద్ధంగా, చట్ట బద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా మా హక్కును మేము కాపాడుకుం టామని మా కులవృత్తిని మేము రక్షించుకుంటామని భవిష్యత్తు కార్యాచ రణ కోసం సమావేశం కావడం జరిగిందన్నారు. మా సంఘానికి గౌరవ అధ్యక్షులుగా ఉన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సైతం ఈ విషయాన్ని తీసుకెళ్తామని తెలియజేశారు. అలాగే ఈ నెల 17న అంబేద్కర్ జ్యోతిరావు పూలే గ్రహాల వరకు పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగలి మహాసభ హరిప్రసాద్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ముని, కుమార్ ఉపాధ్యక్షుడు కృష్ణ, గాంధీ అనిమల ప్రసాద్, శ్రీనివాసులు, రమణ, లోకేష్, ఎస్వి బ్రదర్స్ శ్రీనివాసులు, కేబి శివ తదితరులు పాల్గొన్నారు.



## మందకృష్ణ పోరాటాల ఫలితమే వికలాంగులకు పింఛన్ సొమ్ము పెంపు

### – వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వికలాంగులకు కూటమి ప్రభుత్వం రూ.6వేలు నుండి రూ.15 వేలు ఫించన్ సొమ్ము ఇస్తుందంటే..అది ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ చేసిన పోరాటాల ఫలితమేనని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఎన్జీవో హోమ్‌లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు జానకిరాముడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దన్న మాట్లాడుతూ 2007, నవంబర్ 26న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మందకృష్ణ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి స్థాపించి... వికలాంగుల్లో ఆత్మస్థైర్యం నింపుతూ వారి హక్కుల కోసం నాటి నుండి నేటి వరకు ఎన్నో పోరాటాలు చేస్తుందని... ఎన్నో విజయాలు సాధించిందని అని కొనియాడారు. వికలాంగులకు ఫించన్‌తో పాటు ఇళ్ల స్థలాలు, వికలాంగల విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, మోటారు వాహనాలు, 2016 వికలాంగుల చట్టం పునర్మిణం, పెళ్లి ప్రోత్సహకాలు, అంత్యోదయ కార్డులు, మంజూరు కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు జానకిరాముడు ,జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మసముద్రం తిప్పేస్వామి, కళామండలి అధ్యక్షులు పుల్లన్న ,విహెచ్పిఎస్ విద్యార్థి నాయకుడు విజయభాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రంగనాథ్ ,సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ మొండిపోగల ఎర్రిస్వామి ,నిషా రహమాన్ ,వెంకటేశు ,భాగ్యమ్మ , జిల్లా మహిళ అధ్యక్షురాలు జయమ్మ, ఎంఆర్పిఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి ,విహెచ్పీఎస్ మహిళ నాయకురాలు పద్మ ,హుస్సేన్ బి ,వరాలమ్మ ,వీహెచ్పీఎస్ నగర అధ్యక్షులు నాగరాజు ,కార్యదర్శి శ్రీనివాసులు ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతి అత్యంత బాధాకరం

### –ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: తెలుగుదేశం కార్యకర్త తిరుమల మృతి అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మద్దకవారిపల్లిలో అకస్మాత్తుగా మృతి చెందిన టీడీపీ కార్యక ర్త తిరుమల మృతి చెందారనే విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆ గ్రామానికి విచ్చేశారు. మృతుడు తిరుమల భౌతికకాయానికి ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు పూలమాల వేసి నివాళులర్పించారు. రోదిస్తున్న తిరుమల కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పివారిని ఓదార్చారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తాను వ్యక్తిగతంగా ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ జయచంద్ర, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవికి ఘన నివాళులు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : అమరజీవి పొట్టి శ్రీరా ములు 72వ వర్ధంతి సందర్భంగా ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్,మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో రఘు నాథ్ గుప్తా ఆధ్వర్యంలో ఆత్మర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలని ఉద్దేశంతో ఆయన సాగించిన మహోత్తర పోరాటం మరవలేనిది, దేశ ప్రయోజనాల విషయంలో ఎవరైనా సరే ఏ పరిస్థితులకు లొంగకుండా ముందుకెళ్లాలని మార్గదర్శనం చేసిన గొప్ప వ్యక్తిని. భారతజాతి సమగ్రతను కాపాడేందుకు మనమందరం ఆయన బాటలో అడుగులు వేస్తూ ముందుకు వెళ్లడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే అసలైన నివాళులు అన్నారు కార్యక్రమంలో. రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, ఏవో రామకృష్ణ, ఈ ఓ ఆర్ డి శకుంతల, కార్యదర్శి నరేష్, సచివాలయ సిబ్బంది ఫయాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ నరేంద్ర రావు, కార్యాలయ సిబ్బంది పతి, రవి తదితరులున్నారు.

### గ్రామ సచివాలయాల సంక్షేమ, విద్యా సహాయకుల

# సమస్యలు పరిష్కరించాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న సంక్షేమ, విద్యా సహాయకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర వెల్ఫేర్, ఎడ్యుకేషన్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అల్లపరెడ్డి సాయినాథ రెడ్డి, మాసినేని శ్రీపతిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. ఆదివారం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా పేదరిక నిర్మూలన, సంక్షేమ పథకాల అమలు సంక్షేమ, విద్యా సహాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. పనిభారంతో బాధ్యతల్లో నిత్యం అధిక పనిభారంతో సతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న సంక్షేమ, విద్యా సహాయకులకు వారి అర్హతలను బట్టి పదోన్నతులు కల్పించాలన్నారు. జాబ్ టైటిల్‌ను సంక్షేమ, విద్యాకార్యదర్శిగా మార్చాలన్నారు. సచివాలయ ఉద్యోగులకు ఒకే అటెండెన్స్ యాప్‌ను అమలు చేయాలన్నారు. ఉన్నత చదువులు చదివిన సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకులకు పాఠశాలల మరుగుదొడ్ల ఫోటోలు తీయు భాధ్యతలు తొలగించాలన్నారు. సామాజిక భద్రత పింఛన్ల పంపిణి ఉదయం 6 గంటలకే కాకుండా 8 గంటలకు సమాయాన్ని పెంచాలన్నారు. సర్వేలు – టార్గెట్లు –ఒత్తిడి ఇంటింటికీ తిరిగి చేసే



వివిధ సర్వేలలో డైలీ టార్గెట్లతో ఉద్యోగులు ఒత్తిడికి గురౌతున్నారని, ఒత్తిడిని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు యు.శివకృష్ణరావు, ఏ.క్ష్మినారాయణ, ఎం.చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు కె.అనిల్, సల్మాన్ బాషా, ఈషాన్, మైలారప్ప. ఆంజనేయులు, నరేంద్ర సత్య, సురేష్ నాయక్, కార్తీక్, రవితేజ, దస్తగిరి, సురేష్, కులశేఖర రెడ్డి, కళ్యాణ్, చంద్రశేఖర్ రెడ్డి, ఓబుల్నాయుడు, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం

### – ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 5 వ అంతర్ జిల్లా స్థాయి జంప్ రోప్ చాంపియన్ షిప్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే , మాజీ మంత్రి చేతుల మీదుగా మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పిలుపు నిచ్చారు. ఆదివారం ప్రపంచ స్థాయిలో అతి చిన్న వయస్సులో గుకేష్ వరల్డ్ ఛాంపియన్ గా నిలిచారని ,అదే బాటలో విద్యార్థులు వివిధ క్రీడా రంగాల్లో రాణించాలని కోరారు. విద్యార్థుల కు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే అవసరమని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపు నిచ్చారు. కష్టపడి పని చేస్తే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని అందుకు చేస్ రంగంలో వరల్డ్ ఛాంపియన్ గా నిలిచిన అత్యంత చిన్న వయస్సు కలిగి న మన భారతీయుడు గుకేష్ ఇందుకు ఉదాహరణ అన్నారు. విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థానాన్ని అధిరోహిం చాలని కోరారు. అనంతరం విద్యార్థులు



నిర్వహించిన జంప్ క్రీడా పోటీలు వారు తిలకించారు. విద్యార్థులు నిర్వహించిన క్రీడలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా పథకాలు , మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జంప్రో అసోసియేషన్ అధ్యక్షులు రామయ్య, సెక్రటరీ సుబ్బయ్య, నరసింహనాయక్, పాఠశాల కరస్పాండెంట్ ఫక్రుద్దీన్, మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, మండల కన్వీనర్ జయచంద్ర, సాగునీటి సంఘం అధ్యక్షులు బొడ్డు జయన్న, ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సెలక్షన్ విజయవంతం

**కదిరి, మేజర్ న్యూస్ :** ఏపీ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సెలక్షన్ ఈ వారం పట్టణంలోని వాల్మీకి హై స్కూల్ నందు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు 200 మంది పైగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ నుండి ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ మురళీకృష్ణ, పర్యవేక్షకుడిగా కర్నూలుకు చెందిన శ్రీనివాసులు పాల్గొన్నారు. కూచిపూడి డాన్స్ న్యాయనిర్ణేతగా రాజశేఖర్, వెస్ట్రన్ డాన్స్ న్యాయనిర్ణేతలుగా మోహన్, తిరుపాల్, సురేష్ మాస్టర్లు వ్యవహారించారు. కార్యక్రమంలో ఎంపిక కాబడినటువంటి అభ్యర్థులు జాతీయ స్థాయిలో జరిగే ఛాంపియన్షిప్ పంజాబ్ రాష్ట్రం లో లుధియానాలో పాల్గొంటారని, నిర్వాహకులు శ్రీ సత్య సాయి డ్యాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ మనోహర్ తెలిపారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ డాన్స్ అంటే గతంలో కేవలం వినోదాత్మకమని ఇప్పుడు అది ఒలంపిక్ గేమ్స్ లో ఉందన్నారు. ఏపీ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ ద్వారా జాతీయ స్థాయికి తద్వారా అంతర్జాతీయ స్థాయిలో ఒలంపిక్స్




లో సైతం ఈ డాన్స్ స్పోర్ట్ ద్వారా రాణించవచ్చని తెలిపారు. ఈ డాన్స్ స్పోర్టు ద్వారా పొందే సర్టిఫికెట్లు విద్యార్థుల పై చదువులకు మరియు ఉద్యోగరీత్యా స్పోర్ట్స్ కోటాలో ఉపయోగపడతాయని తెలిపారు. ఇంతటి కార్యక్రమానికి అవకాశం కల్పించిన గౌరవ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కి, వాల్మీకి విద్యాసంస్థల అధినేత పవన్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.















# పట్టణంలో నియోజకవర్గ సాగునీటి అధ్యక్షుల ఆత్మీయ సమావేశం

**.-, కూటమి ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు.**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా పనిచేయాలి.**

**- నాయకులకు, కార్యకర్తలకు దిశనిర్దేశం చేసిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల.**

**మడకశిర, మేజర్ న్యూస్ :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తెదేపా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.. స్థానిక పట్టణం లోని ఆదివారం యాదవ కల్యాణ మండపం వద్ద నియోజక వర్గ సాగునీటి అధ్యక్షుల ఆత్మీయ సమావేశం నాయకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా వారు మాట్లాడుతూ,తొలుతగా నియోజక వర్గ సాగునీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు మెంబర్లకు వారు శుభాకాంక్షలు తెలిపారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను బాధ్యతగా బావించి, తెదేపా పార్టీ విజయా నికి కృషిచేయాలన్నారు. ప్రజలకు నాయకులు అందుబాటులో ఉండాలన్నా రు.. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపా రు. ఈ పరిస్థితుల్లో జగన్ రెడ్డి ఉంటే ఎన్నికలు అనేవి లేకుండా ఏకపక్షం గా జరిపేవారన్నారు. రాజ్యాంగం పట్ల జగన్ కు గౌరవం లేదని అదే విధంగా ప్రజాస్వామ్యం మీద జగన్ కు నమ్మకం లేదని ఎమ్మెల్యే రాజు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని విమర్శించారు.గత వైసీపీ పాలనలో దుర్మార్గపు పాలన నుండి వ్యవస్థ నుండి ఈ ఆంధ్ర రాష్ట్రం విముక్తి పొందిందన్నారు. కుల మతాలకు మరియు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించినప్పుడు పార్టీ ఓటు బ్యాంకు పెరిగే అవకా శం ఉందన్నారు. పార్టీలో నాయకులు పదవులు రాలేదని నిరాశ చెంద కుండా పనిచేయాలని ఈ ప్రభుత్వంలో పదవి ఉన్న ప్రతి నాయకుడు కార్యకర్త తో సమానం అని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,. మద్దనకుంటప్ప,. గణేష్, రాధాకృష్ణ, జడ్పిటిసి ఉమేష్,యస్సి సెల్ అధ్యక్షుడు మంజునాథ్, 47 సాగునీటి చెరువుల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లు , నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .

# హక్కుల కోసం పోరాటాలు చేద్దాం

**- పిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపు**




**కూడేరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలోని ఎన్జీవో హోమ్‌లో జిల్లా అధ్యక్షులు జానకి రాముడు అధ్యక్షతన జరిగిన 65వ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంలో ముఖ్య అతిథిగ విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నవంబర్ 26 2007లో కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగ ఆరు నెలల పాటు వికలాంగుల కోసం ఎన్నో సభలు సమావేశాలు ఏర్పాటు చేసి వికలాంగులలో ఆత్మస్థైర్యం చైతన్యం నింపుతు ఆనాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలతో ఎన్నో పోరాటాలు చేయడం వలనే 75 రూపాయలు, రూ. 225లు రూ. 1500ల పెన్షన్ నుండి నేడు రూ. 5000లు, రూ. 10000లు, రూ. 15000లు పెన్షన్ తీసుకుం టున్నామని ఈఘనత కృష్ణమాదిగ పోరాట ఫలితమేనని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని విహెచ్పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు. పెన్షన్ తో పాటు బడ్జెట్ పెంపు వికలాంగులకు హోములు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు మోటార్స్ వెహికల్స్ 2016 వికలాంగుల చట్టం పునర్నిర్మాణం మ్యారేజ్ ఇన్సెంటివ్ ఆంథోదయ కార్డులు ఇళ్ల స్థలాలు సబ్సిడీ లోన్లు పండ్స్ చదువుకుంటున్న వికలాంగుల కొరకు ప్రత్యేక వసతి ఇలాంటివి ఎన్నో తదితర వాటిని ఉద్యమాల ద్వారానే సాధించుకున్నామని భవిష్యత్తులో కూడ ఇటువంటి వాటి పెంపు కోసం మరొకసారి పోరాటం చేయుటకు వికలాంగులు సిద్ధంగ ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతో పాటు ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు జానకిరాముడు, జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మసముద్రం తిప్పేస్వామి, కళమండలి అధ్యక్షులు పుల్లన్న, విహెచ్పిఎస్ విద్యార్థి నాయకుడు విజయభాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రంగనాథ్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ మొండిపోగల ఎర్రిస్వామి, నిస్సర్ అహ్మద్, వెంకటేశు భాగ్యమ్మ ,జిల్లా మహిళ అధ్యక్షురాలు జయమ్మ, ఎంఆర్పిఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి, విహెచ్పీఎస్ మహిళ నాయకురాలు పద్మ, హుస్సేన్ బి వరాలమ్మ, వీహెచ్పీఎస్ నగర అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జిల్లెడగుంట ఆంజనేయ స్వామి రథోత్సవం..

**- కుటుంబ సమేతంగా హాజరైన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , డిఎస్పీ వెంకటేశ్వర్లు.**

**- ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అధికారులు, అర్చకులు.**

**మడకశిర, మేజర్ న్యూస్ :**

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన జిల్లెడగుంట ఆంజనేయ స్వామి జాతర మహోత్సవ కార్యక్రమం లో భాగంగా ఆదివారం స్వామి వారి రథోత్సవ కార్యక్రమం ఆలయ అధికారులు ఘనంగా చేపట్టారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు పెనుకొండ డిఎస్పీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. తొలు తగా స్థానిక మహిళలు వారికి హారతులు ఇచ్చి స్వాగతం పలుకగా అనంతరం ఆలయ అర్చకు లు పూర్ణ కుంభం తో వారికి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల, డిఎస్పీ







వెంకటేశ్వర్లు పల్లకిలో రథం వద్దకు తీసుకువచ్చి అర్చకులతో స్వామివారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాధాలను ఆలయ అర్చకులు వారికి అందచేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆంజనేయ స్వామి వారి రథాన్ని వారు జన సందోహం మధ్య కోలాహలంతో లాగారు. ఈ కార్యక్రమం లో పెనుకొండ డిఎస్పీ వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,పోలీస్ అధికారులు, ఆలయ అధికారులు, తెదేపా నాయకులు, భక్తా దులు,గ్రామ ప్రజలు,, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.